కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ శుక్రవారం 4 సెప్టెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 183, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## సుప్రీం విచారణ నేటికి వాయిదా

తిరుపతి లడ్డూలో కల్తీ వ్యవహారాన్ని
నేటికి వాయిదా వేసిన సుప్రీం





2

కొరియోగ్రాఫర్ జానీకి...
## మధ్యంతర బెయిల్

# విచక్షణ కోల్పోయిన...
# కల్వకుంట్ల కుటుంబం

### మూసీ అభివృద్ధికి ప్రత్యామ్నాయం చూపితే సిద్ధమే

- బీఆర్ఎస్ తప్పులు అప్పులను సరిదిద్దుతున్నాం
- కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతల హడావుడి
- పదేళ్లు దోచుకున్న సొమ్ము పార్టీ ఖాతాలో మూలుగుతుంది
- కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా?
- సబిత ముగ్గురు కొడుకులకు మూడు ఫామ్ హౌస్‌లు
- పదేళ్లపాటు కంటోన్మెంట్‌ను ఎందుకు పట్టించుకోలే
- బీఆర్ఎస్ తీరుపై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్

మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25 వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం



జవహర్ నగర్‌లో వెయ్యి ఎకరాలు ఉంది.. పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం రండి

**హైదరాబాద్ అక్టోబర్ 3(నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరాన్ని కాపాడాలన్న ఉద్దేశంతోనే హైడ్రా, మూసీ ప్రాజెక్టులను తీసుకువచ్చామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉద్ఘాటించారు. కిరాయి మనుషులతో బీఆర్ఎస్ నేతలు చేసే హడావుడి తెలంగాణ సమాజం గమనిస్తోందని చెప్పారు. పదేళ్లు బీఆర్ఎస్ నేతలు దోచుకున్న సొమ్ము వాళ్ల పార్టీ ఖాతాలో రూ.1500 కోట్లు మూలుగుతున్నాయని విమర్శించారు. అందులోంచి రూ.500 కోట్లు మూసీ ప్రాంత పేదలకు పంచి పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. ప్రత్యామ్నాయం ఏం చేయాలో చెప్పాలని అన్నారు. ప్రభుత్వం వినడానికి సిద్ధంగా ఉందని అన్నారు. హైడ్రాపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు ఎందుకు మాట్లాడలేదని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. ఇకపోతే కేసీఆర్ ప్రభుత్వం పదేళ్లలో చేసింది తప్పులు.. అప్పులే వీటితో తెలంగాణ నిండా మునిగిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ తప్పులు అప్పులను సరిదిద్దుతూ ముందుకు వెళ్తున్నామని అన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవారు కంటోన్మెంట్ సమస్యలను ఎందుకు పరిష్కరించలేదని

..మిగతా 2లో



అబద్ధాలు సృష్టించి...
## మార్కెటింగ్ చేయడంలో దిట్ట

### అబద్ధాల మార్కెట్‌లో పోటీపడలేక పోయాను

తిరులమ లడ్డూ వ్యవహారమే ఇందుకు నిదర్శనం
ఇప్పుడు దేవుడే మొట్టి కాయలు వేస్తున్నాడు
పార్టీ సమావేశంలో వైకాపా అధినేత జగన్

**అమరావతి అక్టోబర్ 3(నిఘా న్యూస్):** చంద్రబాబు వేధింపులు మనల్ని ఏమీ చేయలేవని వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ వేధింపులు, కేసులు మనకు తాత్కాలికం మాత్రమేనని తెలిపారు. ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. దేవుడు అన్ని విషయాలు చూస్తున్నాడు అనేందుకు తిరుమల లడ్డూ వివాదం ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. లడ్డూ విషయంలో విష ప్రచారం చేశారని, వారి ఎల్లోమీడియాను అడ్డంపెట్టుకుని గోబెల్స్ ప్రచారాలు చేశారని మండిపడ్డారు. చంద్రబాబు ఒక అబద్ధాన్ని సృష్టిస్తారని, ఆ అబద్ధాన్ని మార్కెటింగ్ చేసి అమ్మేయగల సమర్థులని విమర్శలు గుప్పించారు. అయినా లడ్డూ వ్యవహారంలో గట్టిగా నిలబడి ప్రజలకు వాస్తవాలు వివరించగలిగామని తెలిపారు. చివరకు చంద్రబాబుకు దేవుడే మొట్టికాయలు వేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన జడ్పీటీసీలు, నాయకులతో వైఎస్ జగన్ గురువారం

..మిగతా 2లో



## సంక్షేమం కోసమే డిజిటల్ కార్డులు

సిక్ విలేజ్ ప్రాంగణంలో ప్రారంభించిన సీఎం రేవంత్

2

నేను, ప్రధాని మోడీ...
## యువతకు రోల్ మోడళ్ళం

కష్టపడితే సాధించలేనిది ఏది ఉండదు
గడచిన పదేళ్లలో క్రీడారంగాన్ని విస్మరించారు
యువతను సన్మార్గంలో నడిపిందుకు క్రీడలకు ప్రోత్సాహం
సీఎం కప్ జ్యోతి ప్రజ్వలనలో రేవంత్ రెడ్డి



2

రైతులను బిచ్చగాళ్లను
## చేస్తామంటే ఊరుకోము

ట్రిపుల్ ఆర్ నిర్వాసితులకు భూమి ఇవ్వాలి
తగిన నష్టపరిహారం ఇవ్వకుంటే ఆందోళన తప్పదు
ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఎంపీ ఈటల రాజేందర్



2

సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత
## కుదరదన్న హైకోర్టు

### పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు

24న వాదనలు వింటామని స్పష్టం చేసిన ధర్మానసం



**హైదరాబాద్ అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల కేసు మరో కీలక పరిణామం జరిగింది. గతంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేయాలన్న అసెంబ్లీ సెక్రటరీ అభ్యర్థనను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించింది. స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. ఈ విషయంపై ఈనెల 24న వాదనలను వింటామని తెలిపింది. బీఆర్ఎస్ పార్టీ తరఫున విజయం సాధించి అధికార కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి సహా పలువురు వేసిన పిటిషన్ హైకోర్టు డివిజన్ బెంచ్ విచారించింది. నెల రోజులు క్రితం సెప్టెంబర్ 9న విచారణ సందర్భంగా అసెంబ్లీ సెక్రటరీకి, స్పీకర్‌కు సూచనలు చేసింది. నెల రోజుల్లో నిర్ణయం తీసుకొని షెడ్యూల్‌ను బెంచ్ ముందు ఉంచాలని ఆదేశించింది. లేకుంటే సుమోటోగా తామే ఓ నిర్ణయం

..మిగతా 2లో

# ప్రభుత్వం అంటే
# పథకాలు పంచడం కాదు

### ప్రజల ఆదాయాన్ని పెంచేలా కృషి చేయాలి.. 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పనిచేయాలి

గత అయిదేళ్లలో తలసరి ఆదాయంలో తగ్గిన వృద్ధి రేటు.. జీఎస్డీపీపై చంద్రబాబు సమీక్ష



**అమరావతి అక్టోబర్ 3(నిఘా న్యూస్):** ప్రభుత్వంలో వివిధ శాఖల్లో నూతన పాలసీలతో అన్ని రంగాలను గాడిన పెట్టి మళ్లీ ఆర్థిక వృద్ధి సాధించాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంతో ప్రభుత్వం పనిచేయాలని అధికారులకు సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక రంగం, సేవల రంగంలో వృద్ధి పై సచివాయలంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో ఆయా శాఖల అధికారులు గత 10 ఏళ్ల కాలంలో పరిస్థితులను వివరించా రు. గత పభుత్వం విధ్వంసకర విధానాలతో అన్ని రంగాలు తిరోగ మనంలోకి వెళ్లాయని, దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యిందని సీఎం అన్నారు. నేడు ప్రతిశాఖలో కొత్త పాలసీలు తీసుకు వస్తున్నామని వీటిని సమర్థవంతంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని సీఎం అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు ప్రజలపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని సీఎం అన్నారు. వ్యవసాయం రంగంలో సమగ్ర యాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చన్నారు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదని...ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యమని అన్నారు. 2014 తరువాత విభజన కష్టాలు ఉన్నా నాడు తీసుకున్న

..మిగతా 2లో

సనాతన ధర్మాన్ని మట్టిలో
కలిపేస్తామన్న వారితోనే
## నా గొడవ

హిందూమతానికి అన్యాయం గురించి మాట్లాడకుండా ఉండలేను
తిరుపతి వారాహి సభలో పవన్ కళ్యాణ్




**తిరుపతి అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితో గొడవ పెట్టుకోవడానికే తిరుపతికి వచ్చానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. సనాతన ధర్మాన్ని అవహేళన చేయడం సూడో సెక్యులిరిస్టులకు అలవాటయ్యిందని అన్నారు. తాను హిందువునే అయినా ఇతర మతాలను గౌరవిస్తానిన అన్నారు. ఇతర మతాలను గౌరవించేది సనాతన

..మిగతా 2లో

## నాలుక జారింది క్షమించండి

### సమంతకు క్షమాపణలు చెప్పిన మంత్రి సురేఖ

కేటీఆర్‌ను మాత్రం వదిలేది లేదు



**హైదరాబాద్ అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** ప్రముఖ జంట నాగ చైతన్య సమంత విడాకుల గురించి ఆమె చేసిన వ్యాఖ్యకు పెద్ద ఎత్తున ఎదురుదెబ్బలు తగులుతున్న నేపథ్యంలో, తెలంగాణ మంత్రి కొండా సురేఖ నటీనటులు వారి కుటుంబాలకు క్షమాపణలు చెప్పారు. అయితే భారత రాష్ట్ర సమితి నాయకుడు కెటి రామారావుపై ఆమె చేసిన ఆరోపణల నుండి వెనక్కి తగ్గలేదు. కేటీఆర్ అని పిలిచే మిస్టర్ రావు క్షమాపణలు చెప్పాలని ఆమె నొక్కి చెప్పారు. నేను ఒక కుటుంబం గురించి మాట్లాడాను. ఇది ఊహించని విధంగా నా వైపు నుంచి నాలుక జారింది. వారి ట్వీట్లను చూసినప్పుడు, నేను బాధపడ్డాను. అది

..మిగతా 2లో

# కేసీఆర్‌కు ఏమైంది!



కేసీఆర్ కనిపించకపోవడంలో కేటీఆర్ పాత్ర
ఫామ్‌హౌజ్‌లో ఏమైనా చేశాడేమోనని అనుమానం
ప్రజలు పోలీస్ స్టేషన్ వెళ్లి కేసు పెట్టాలని సూచన
మరోమారు ఘాటు విమర్శలు చేసిన మంత్రి సురేఖ

**సిద్దిపేట అక్టోబర్ 3(నిఘా న్యూస్):** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. గజ్వేల్ పర్యటన సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. సోషల్ మీడియాను అడ్డం పెట్టుకొని తమపై పిచ్చి రాతలు రాయిస్తున్నారని మండిపడ్డారు. తొమ్మిది హామీలు అమలు చేస్తే పదో హామీ ఎందుకు ఇవ్వలేదని కేటీఆర్ ప్రశ్నిస్తున్నారు. పదవీ కాంక్షతో కేసీఆర్‌ని కేటీఆరే ఏదో చేశారన్న ప్రచారం జరుగుతోంది. కేటీఆర్ సీఎం అనుకుని పిచ్చి నిర్ణయాలు తీసుకున్నారు. భారాస ఓడిపోవడానికి ప్రధాన కారణం ఆయనే. బడ్జెట్ రోజు అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్ మళ్లీ కనిపించలేదు. ఫామ్‌హౌస్‌లో ఏం చేస్తున్నారో తెలియదు. గజ్వేల్‌లో కేసీఆర్ కనిపించడంలేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం. పార్లమెంట్ ఎన్నికల్లో సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో భాజపా, భారాస మధ్య చీకటి ఒప్పందం జరిగింది. కవిత బెయిల్ కోసం ప్రధానితో మాట్లాడి ఒప్పందం చేసుకుని. భారాస నుంచి భాజపాకు క్రాస్ ఓటింగ్ జరిగిందని కొండా సురేఖ ఆరోపించారు. కేటీఆర్‌కి పదవి కాంక్ష ఎక్కువ. కేసీఆర్‌న్ని ఫామ్ హౌజ్

..మిగతా 2లో

# నేను, ప్రధాని మోడీ యువతకు రోల్ మోడళ్ళం

హైదరాబాద్, అక్టోబర్ 3(నిఘా న్యూస్): ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత బిఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేశారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. సీఎం కప్ క్రీడా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ. రాబోయే రోజుల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీతో పాటు అకాడమీని ప్రారంభించి క్రీడాకారులందరికీ శిక్షణ ఇస్తామని తెలిపారు. చదువే కాదు.క్రీడల్లో రాణించినా మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. మతాలకు అతీతంగా దేశ ప్రతిష్ఠను పెంచేది క్రీడాకారులేనని సీఎం అన్నారు. ఏళ్ల క్రితం హైదరాబాద్‌లో ఏషియన్ గేమ్స్ సహా ఇతర క్రీడలు నిర్వహించారు. అప్పుడు హైదరాబాద్ దేశానికి ఆదర్శంగా నిలిచింది. కానీ, తెలంగాణ వచ్చిన తర్వాత క్రీడలను నిర్లక్ష్యం చేశారు. యువత డ్రగ్స్, గంజాయికి అలవాటు పడుతుంటే ఎంతో బాధపడ్డాం. కానీ, ప్రస్తుతం క్రీడలకు హైదరాబాద్ హబ్‌లా మారేలా కృషి చేస్తున్నాం. బాక్సింగ్‌లో రాణిస్తున్న నిఖత్ జరీన్‌కు డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. క్రికెటర్ సిరాజ్‌కు ఉద్యోగం ఇచ్చి.. ఆర్థికంగా ఆదుకునే ప్రయత్నం చేశాం. గతంలో రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చిన క్రీడాకారుల కుటుంబాలను ఆదుకుంటాం. అండర్-17 క్రికెట్ టీమ్‌ను తెలంగాణ ప్రభుత్వం దత్తత తీసుకుంది. ఒలింపిక్స్‌లో భారత్ పరిస్థితిని యువత ఆలోచించాలి. అందుకే తెలంగాణలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. కులం, మతంతో సంబంధం లేకుండా ప్రతి



ఒక్కరూ కలిసే చోటు క్రీడా మైదానాలు మాత్రమే అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 25 ఏళ్ల కింద క్రీడల్లో హైదరాబాద్ దేశానికే ఆదర్శంగా నిలిచింది.. కానీ గత బీఆర్ఎస్ ప్రభుత్వం క్రీడలను నిర్లక్ష్యం చేసిందని సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వ హయాంలో క్రీడకారులను నిర్లక్ష్యం చేస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక క్రీడల్లో రాణించిన వారికి ఉద్యోగాలు, ప్రోత్సాహకాలు ఇచ్చి గౌరవించామన్నారు. ఇదే ఎల్బీ స్టేడియంలో వేలాది మంది అభిమానుల మధ్య నేను ప్రమాణస్వీకారం చేశాను. నాపై అప్పుడు ఎలాంటి అభిమానం చుపించారో ఇప్పుడు అదే అభిమానం చూపించడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లో తెలంగాణ ని స్పోర్ట్స్ హబ్‌గా మారుస్తాం. గతంలో జాతీయ, అంతర్జాతీయ పోటీలు జరిగేవి. కానీ తెలంగాణ ఏర్పడ్డాక గత పదేళ్లలో క్రీడావ్యవస్థ దిగజారిపోయింది. చిన్నారులు మత్తు ముందుకు బానిసలు అవుతున్నారు. టాలెంట్ ఉన్నవాళ్లు ప్రతి గ్రామంలో ఉన్నారు.. వాళ్ళకి సరైన ప్రోత్సహం మేము అందిస్తాం. హైదరాబాద్ ఫుట్ బాల్‌కి తిరిగి పూర్వవైభం తీసుకొస్తాం. అండర్ -17 నేషనల్ ఫుట్ బాల్ టీమ్‌ని రాష్ట్ర ప్రభుత్వం దత్తత తీసుకుంటుంది.. వాళ్ళని అంతర్జాతీయ ప్లేయర్లుగా తీర్చిదిద్దుతాం. తెలంగాణలో త్వరలోనే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని నిర్మించబోతున్నాం. కులమతాలకు అతీతంగా ఉండేవే క్రీడలు, క్రీడామైదానాలు. అందుకె పాడ్కెపోయిన స్టేడియాలను సరికొత్తగా రెనోవేషన్ చేస్తున్నాం. త్వరలోనే ఎల్బీ స్టేడియాన్ని రెనోవేషన్ చేస్తాం. యువత మత్తు జోలికి పోకుండా.. క్రీడల్లోకి రావాలని కోరుతున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తన వ్యక్తిగత అనుభవాలను ప్లేయర్లతో పంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి.. కష్టపడితే ఏద్నైనా సాధించొచ్చని ఆటగాళ్లకు సూచించారు. ఇందుకు తాను, ప్రధాని మోడీనే నిదర్శమని వ్యాఖ్యానించారు.

## సుప్రీం విచారణ నేటికి వాయిదా

న్యూఢిల్లీ అక్టోబర్ 3(నిఘా న్యూస్): తిరుపతి శ్రీవారి లడ్డూ ప్రసాదంలో నెయ్యికల్తీ అంశంపై విచారణను సుప్రీంకోర్టు శుక్రవారం ఉదయం పదిన్నరకు వాయిదా వేసింది. కేంద్ర దర్యాప్తు సంస్థల విచారణపై కేంద్రం అభిప్రాయం చెప్పేందుకు రేపటి వరకూ సమయం కావాలని సొలిసిటర్ జనరల్ కోరడంతో విచారణ ప్రారంభమైన వెంటనే ధర్మాసనం శుక్రవారం పదిన్నకు కేసును వాయిదా వేస్తూ నిర్ణయం ప్రకటించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రెస్ మీట్ పెట్టి లడ్డూ కల్తీ అంశం గురించి ప్రకటించి నందున సిట్ విచారణపై సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యక్తం చేసింది. అందుకే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ చేయించే అంశంపై కేంద్ర ప్రభుత్వ అభిప్రాయాన్ని కోరింది. అయితే కేంద్రం ఇంకా ఎలాంటి నిర్ణయం చెప్పకపోవడంతో సొలిసిటర్ జనరల్ తుషార్ మొహతా వాయిదా కోరారు. శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే విచారణలో కేంద్రం చెప్పే అభిప్రాయాన్ని బట్టి సుప్రీంకోర్టు లడ్డూ కల్తీ అంశాన్ని ఏ దర్యాప్తు సంస్థ విచారణ చేయాలన్నది ఖరారు చేస్తారు. ఆ తర్వాత ఆయా సంస్థలు విచారణ ప్రారంభించే అవకాశం ఉంది. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం సీనియర్ ఐపీఎస్ అధికారి సర్వశ్రేష్ఠ త్రిపాఠి నేతృత్వంలో ఓ సిట్ ను నియమించింది. వారునాలుగు రోజుల పాటు తిరుమలతో పాటు ఏఆర్ డెయిరీలో కూడా పరిశీలించారు. అనేక వివరాలు తెలుసుకున్నారు. ప్రాథమిక నివేదిక సిద్ధం చేసే టప్పటికీ సుప్రీం కోర్టు వ్యతిరేక వ్యాఖ్యలు చేయడంతో దర్యాప్తు నిలిపివేయాలని డీజీపీ నిర్ణయించుకున్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారమే తదుపరి విచారణ ఉంటుందని తెలిపారు. ఒక వేళ సిట్ కు అనుమతి ఇస్తే, విచారణ కొనసాగించే అవకాశం ఉంది. సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలకు అనుమతి ఇస్తే ఆయా సంస్థలు కేసును టేకప్ చేసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే పిటిషనర్లు మాత్రం ఎవరు దర్యాప్తు చేసినా సుప్రీంకోర్టు న్యాయమూర్తుల పర్యవేక్షణ ఉండాలని కోరుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలపై నమ్మకం లేదంటున్నారు. అయితే ఇలాంటి కేసులను సుప్రీంకోర్టు తమ పర్యవేక్షణలో దర్యాప్తు చేయిస్తుందా లేదా అన్నదానిపై న్యాయ నిపుణుల్లో సందేహాలు ఉన్నాయి. ఆరోపణలు ఎదుర్కొంటున్న వైవీ సుబ్బారెడ్డి కూడా పిటిషన్ దార్లలో ఉండటంతో.. ఆయన కోసం దర్యాప్తు సంస్థల విశ్వసనీయతను ప్రశ్నించబోరని న్యాయనిపుణులు చెబుతున్నారు. ఏమైనా శుక్రవారం ఉదయం జరిగే విచారణలో కేంద్ర ప్రభత్వం వెల్లడిరచే అభిప్రాయాన్ని బట్టి ఏ సంస్థ దర్యాప్తు చేయాలన్నది ఖరారు చేసే అవకాశం ఉంది.

## విచక్షణ కోల్పోయిన... కల్వకుంట్ల కుటుంబం

మొదటి పేజీ తరువాయి...

ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక కేంద్రానికి భూ బదలాయింపు ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కల్వకుంట్ల కుటుంబం అధికారంతో పాటు విచక్షణ కొల్పోయిందని ఎద్దేవా చేశారు. పదేళ్లు నిరుద్యోగుల ఉసురు పోసుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తారు. అందుకే ప్రజలు కేసీఆర్ ఉద్యోగం ఊడగొట్టారని ఎద్దేవా చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఉద్యోగ నియామకాలు చేపట్టామని స్పష్టం చేశారు. మూసీ మురుగులో బతుకుతున్న పేదలకు ఇళ్లు, రూ.25 వేలు ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచుతున్నాం. బీఆర్ఎస్ నేతల ఫాంహౌస్‌లను కాపాడుకోవడానికే పేదల ముసుగు అడ్డం పెట్టుకుంటున్నారు. మాజీ మంత్రి కేటీఆర్ అక్రమంగా నిర్మించిన ఫాంహౌస్‌లు కూల్చాలా వద్దా? మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ముగ్గురు కొడుకులకు ఫామ్ హౌస్‌లు ఉన్నాయి. వాటిని కూలగొట్టాలా వద్దా. ఫాంహౌస్‌లు కూలుతాయనే పేదలను అడ్డు పెట్టుకుంటున్నారు. నల్లచెరువులో, మూసీనది ఒడ్డున ప్లాట్లు చేసి అమ్మింది బీఆర్ఎస్ పార్టీ నాయకులు కాదా 20ఏళ్లు ప్రజల్లో తిరిగిన వాన్ని నాకు పేద ప్రజల కష్టాలు తెలియదా? మూసీని అడ్డుపెట్టుకుని ఎంతకాలం తప్పించుకుంటారు..? జవహర్ నగర్‌లో 1000 ఎకరాలు ఉంది. రండి పేదలకు పంచి ఇందిరమ్మ ఇళ్లు కట్టిద్దాం. ఇక్కడి ఎంపీ ఈటల రాజేందర్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దగ్గర నుంచి ఏం తీసుకువస్తారో చెప్పాలి. సబర్మతి రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేయొచ్చు కానీ మూసీని అభివృద్ధి చేయొద్దా ఈటలా. కేటీఆర్, హరీశ్‌రావులు మాట్లాడిన జిరాక్స్ కాపీ తీసుకుని ఈటల మాట్లాడుతున్నారు. పార్టీ మారినా ఈటలకు పాత వాసనలు పోలేదు. మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు ఇళ్లు తీసుకు రావడానికి మోదీ దగ్గరకు వెళ్దాం రండి. నాకు రావడానికి ఎలాంటి భేషజాలు లేవు. బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రావాలి. నగరంలో చెరువులు, ఆక్రమణల లెక్క తీద్దాం రండి. వందలాది గొలుసుకట్టు చెరువులు ఆక్రమణకు గురయ్యాయి. దీంతో వరదలు వచ్చి లక్షలాది కుటుంబాలు ఆగమవుతున్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇప్పటికే చెరువులు, నాళాలు మూసుకు పోయాయి.. ఇలాగే చూస్తే.. ఇంకొన్నాళ్లకు మూసీ కూడా మూసుకు పోతుంది.రాజకీయాల్లో నాకు లోతు తెలియక కాదు. భాగ్యనగరానికి మంచిభవిష్యత్‌ను అందించేందుకే మా చర్యలు. పేదల దుఃఖం నాకు తెలుసు, పేదవాడి కన్నీళ్లు చూడాలని మేం కోరుకోవడం లేదు. ప్రతీ పేదవాడికి ప్రత్యామ్నాయం చూపించడమే మా ప్రభుత్వ ఉద్దేశం. చెరువులు, నాళాలు, మూసీ ఆక్రమణలు తొలగించాల్సిందే. పేదలకు ఎలా న్యాయం చేద్దామో వీరీరు చెప్పండి. వీరీ పదేళ్ల పాలన దోపిడీకే పనికి వస్తుందా. పదేళ్లు పాలించామని, అనుభవం ఉందని చెబుతున్న వారు పేదలకు ఏం చేద్దామో చెప్పాలి. మొత్తం మంత్రివర్గాన్ని తీసుకువస్తా మోదీ వద్దకు తీసుకెళ్లి ఈటల రాజేందర్ రూ.25వేల కోట్లు నిధులు ఇప్పించగలరా ఇళ్లు లేని పేదలకు ఇళ్లు ఇవ్వడం నేరమా విషాన్ని దిగమింగుతున్న నల్లగొండ ప్రజలను కాపాడాలని అనుకోవడం తప్పా. వీరికు ఓటు వేయనందుకు నల్లగొండ ప్రజలను చంపేయాలని చూస్తారా, వీరీలాంటి వారి కోసం బుల్డోజర్లు అవసరం లేదు. రాజకీయాల కోసం మూసీ ప్రాజెక్టు చేపట్టలేదు. హైదరాబాద్ భవిష్యత్ కోసమే మేం ఈ ప్రాజెక్టు చేపడుతున్నాం. సంచులు తీసుకున్నవారికే సంచుల గురించి తెలుస్తుంది. ఇళ్లు తొలగిస్తే ఎవరైనా సంచులు ఇస్తారా తిట్లు తప్ప. దోపిడీ సొమ్ముతో కేటీఆర్ అడ్డగోలు పనులు చేస్తే ప్రజలు క్షమించరని సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రంగా హెచ్చరించారు.

## కేసీఆర్‌కు ఏమైంది!

మొదటి పేజీ తరువాయి...

లోపల కేటీఆర్ గొంతు పిసికిండో ఏమోనన్న అనుమానం వస్తుందని తీన్మార్ మల్లన్న అంటున్నారు. మరీ తీన్మార్ మల్లన్న అనుమానం వ్యక్తం చేసినట్లు ఫామ్‌హౌస్‌లో ఏం జరిగిందో ఏమో కానీ, గత కొన్ని రోజులుగా కేసీఆర్ మాత్రం కనిపించడం లేదని మంత్రి సురేఖ హాట్ కామెంట్స్ చేశారు. గజ్వేల్ నియోజవర్గం నుండి గెలిచిన వ్యక్తి సలహాలు ఇవ్వమంటే ఎక్కడున్నాడో తెలియదని, మిమ్మల్ని గెలిపించిన గజ్వేల్ ప్రజలకు కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలని కేసీఆర్‌ని నిలదీశారు. మా ఎమ్మెల్యే కనబడటం లేదని పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టమని కోరుతున్నానని గజ్వేల్ ప్రజలకు సూచించారు. మెదక్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో కాంగ్రెస్ పార్టీ ఎందుకు గెలువలేక పోయిందనే భావన నాలో ఉందన్నారు. బీజేపీకి బీఆరెస్ అమ్ముడు పోవడం వల్లనే కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు మెదక్‌లో ఓటమి పాలయ్యారని ఆరోపించారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కవిత జైల్ నుండి బయటికి రావడం కోసం చీకటి ఒప్పందం చేసుకున్నారని విమర్శించారు. మెదక్‌లో మేము గెలువకున్న సరే బీజేపీని గెలిపించాలనే విధంగా బీఆర్ఎస్ పని చేసిందని మండిపడ్డారు. ప్రజలకు సేవ చేయడానికి మేము ముందుకు పోతుంటే.. పనికి మాలిన సోషల్ మీడియాతో కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలుకావడానికి ప్రధాన కారణం కేటీఆర్ అని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. అధికారం కోల్పోయే సరికి కేటీఆర్‌కి మతిభ్రమించి తిరుగుతున్నాడని ఫైర్ అయ్యారు. హైడ్రా, మూసీ అంటూ కేటీఆర్ ప్రజల్లో ప్రలోభాలకు తెరలేపు తున్నాడని అస్సలు మూసీ ప్రక్షాళనకు తెరలేపింది బీఆర్ఎస్ పార్టీనేనని గుర్తు చేశారు. ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకిస్తూ ప్రజల్లో ప్రలోభాలకు తెరలేపితే ఊపేక్షించబోమని ఇకన్కెనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని ఉండాలని ఈ వేదిక ద్వారా హెచ్చరిస్తున్నానని సురేఖ వార్నింగ్ ఇచ్చారు.

## అబద్ధాలు సృష్టించి మార్కెటింగ్ చేయడంలో దిట్ట

మొదటి పేజీ తరువాయి...

సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విచ్చలవిడిగా అవినీతి సాగుతోందని ధ్వజమెత్తారు. ప్రతి గ్రామంలో, నియోజకవర్గాల్లో జూదం, క్లబ్బులు నడుస్తున్నాయని మండిపడ్డారు. ఇసుక, మద్యంల్లో స్కాంలు నడుస్తున్నాయని, స్టాక్‌యార్డుల్లో పెట్టిన ఇసుక మాయం అయిపోయిందని విమర్శలు గుప్పించారు. మొత్తం స్టాకుయార్డుల్లో నిల్వలను లూటీ చేశారన్న ఆయన, ఇప్పుడు ఇసుక ఎక్కడ దొరకడం లేదని తెలిపారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ఇసుక ధర కన్నా ఇప్పుడు ధర చాలా ఎక్కువ ఉందన్నారు. ప.గో. జిల్లాకు చెందిన నాయకులే చెప్తున్నారు. వైయస్సార్‌సీపీ హయాంలో టన్నుకు రూ.550లు అయితే, ఇప్పుడు రూ.1375కు అమ్ముతున్నారని చెప్తున్నారు. మన హయాంలో ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది. ఇప్పుడు ఎవరి జేబుల్లోకి డబ్బు పోతోంది. అధికార పార్టీకి చెందిన నాయకులకే మద్యం షాపులు కట్టబెడుతున్నారు. ఈ షాపులనుంచి ఎమ్మెల్యేలకు వాటాలు, ఆపై వాళ్లకు వాటాలు. గ్రామ, గ్రామాన బెల్టు షాపులు వస్తున్నాయి. ఐదేళ్ల పరిపాలనా కాలంలో మనం చేసిన మంచి ఎక్కడికీ పోలేదు. ఆ మంచి ఇంకా బతికే ఉంది. జగన్ మంచే చేశాడు. చెడు చేయలేదన్న మాటే ప్రతిచోటా వినిపిస్తోంది. గత ఎన్నికల్లో అబద్ధాల కాంపిటీషన్‌లో చంద్రబాబుతో పోటీ పడలేక పోయాము. చంద్రబాబు చెప్పినట్టుగా జగన్ చెప్పలేకపోయాడు. చంద్రబాబులా జగన్‌కూడా హామీలు ఇవ్వాలన్నట్టుగా చాలామంది ఎదురుచూశారు. కానీ, ఇవాళ పరిస్థితులను మీరంతా చూస్తూనే ఉన్నారు. చంద్రబాబు కనీసం బడ్జెట్‌కూడా ప్రవేశపెట్టలేని పరిస్థితి ఉంది. రాజకీయాల్లో వ్యక్తిత్వం, విశ్వసనీయత, విలువలు లేకపోతే ప్రజల్లో చులకన అవుతాం. మనం ఎప్పుడూ తలెత్తుకునేలా రాజకీయాలు చేశాం. ఇకపై కూడా తలెత్తుకునే రాజకీయాలు చేస్తాం. ప.గో.జిల్లా జడ్పీ ఛైర్మన్ పార్టీ మారినా, జడ్పీటీసీలు కలిసికట్టుగా నిలబడ్డారు. వారి పోరాట స్ఫూర్తికి అభినందనలు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయత మీరు చూపారు. జడ్పీటీసీలు అందరికీ కృతజ్ఞతలు. మీ వ్యక్తిత్వం చాలామందికి ఆదర్శనీయంగా నిలిచింది. ఎప్పుడూ చీకటి మాత్రమే ఉండదు, వెలుగు తప్పకుండా వస్తుంది. ప్రజల తరఫున పోరాటాలు చేయండి, ప్రజల పక్షాన నిలబడండి. ఇందులో వెనుకడుగు వేయాల్సిన అవసరం లేదని వైఎస్ జగన్ తెలిపారు. వైసీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత రెండు రోజులుగా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో పార్టీ శ్రేణులతో వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. బుధవారం పార్టీ అనుబంధ సంఘాల నాయకులతో సమావేశమైన జగన్. గురువారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. రానున్న రోజుల్లో వివిధ జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులతో వరుస సమావేశాలు నిర్వహించే అవకాశం లేకపోలేదు. పార్టీ శ్రేణులతో సమావేశం సందర్భంగా కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని జగన్ లక్ష్యంగా చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే ప్రభుత్వం ప్రజలను మెప్పించడంతో విఫలమైందని ఆరోపిస్తున్నారు.



## సంక్షేమం కోసమే డిజిటల్ కార్డులు

### సిక్ విలేజ్ ప్రాంగణంలో ప్రారంభించిన సీఎం రేవంత్

హైదరాబాద్ అక్టోబర్ 3(నిఘా న్యూస్): సంక్షేమ పథకాల అమలు కోసం డిజిటల్ కార్డులు అవసరమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ సిక్ విలేజ్ ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న డిజిటల్ కార్డులను గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో కుటుంబ డిజిటల్ కార్డులు ప్రవేశపెట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు.గత కేసీఆర్ ప్రభుత్వంలో రేషన్‌కార్డు కోసం పదేళ్లు ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారంలో ఉంటే రేషన్‌కార్డు రాదని కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చారని తెలిపారు. కొత్త రేషన్‌కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందడం లేదని అన్నారు. ప్రతి పేదవాడికి ఈ కార్డు ఇవ్వాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కుటుంబానికి రక్షణ కవచమని అన్నారు. కార్డులో కుటుంబానికి సంబంధించిన వివరాలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికీ గుర్తింపు నెంబర్ ఇచ్చి పథకాలు అమలు చేస్తామని తెలిపారు. ఆస్పత్రి రిపోర్టులు కూడా కార్డులోనే డిజిటల్‌గా ఉంటాయని చెప్పారు. పేదలకు సులభతరమైన సంక్షేమం అమలు చేయడమేతమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు. 239 చోట్ల డిజిటల్ కార్డుల పథకం పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడిరచారు.

## నాలుక జారింది క్షమించండి

మొదటి పేజీ తరువాయి...

తెలుసుకున్నప్పుడు, నేను ఎవరినైనా బాధపెట్టానని బాధ పడ్డాను. కాబట్టి నేను నా ప్రకటనను బేషరతుగా ఉపసంహరించుకుంటాను. కానీ కేటీఆర్ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆయన క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి కేటీఆర్ నటీమణుల ఫోన్ ట్యాప్ చేసి బ్లాక్‌మెయిల్ చేశారని ఎమ్మెల్యే సురేఖ ఆరోపించారు. దీనికి సంబంధించి, సమంత రూత్ ప్రభు మరియు నాగ చైతన్యల విడాకుల వెనుక అతను ఉన్నాడని ఆమె చెప్పింది. కెటి రామారావు వల్లే (నటి) సమంత విడాకులు తీసుకున్నా, అప్పట్లో మంత్రిగా ఉన్న ఆయన నటీమణుల ఫోన్లు ట్యాప్ చేసి, వారి బలహీనతలను కనిపెట్టి బ్లాక్ మెయిల్ చేసేవాడు. డ్రగ్స్ బానిసలు ఆపై ఇలా చేయండి ఇది అందరికీ తెలుసు సమంత నాగ చైతన్య, అతని కుటుంబం, అలాంటిది జరిగిందని అందరికీ తెలుసని ఆమె అన్నారు. ఈ వ్యాఖ్యలు పెద్ద దుమారాన్ని రేపాయి. నాగ చైతన్య కూడా స్పందించారు. విడాకుల నిర్ణయం "జీవితంలో అత్యంత బాధాకరమైన, దురదృష్టకరమైన నిర్ణయాలలో ఒకటని నాగ చైతన్య అన్నారు. "చాలా ఆలోచించిన తర్వాత, నేను నా మాజీ జీవిత భాగస్వామి విడిపోవాలని పరస్పర నిర్ణయం తీసుకున్నాము. ఇది మా విభిన్న జీవిత లక్ష్యాల కారణంగా ఇద్దరు పరిపక్వతతో గౌరవం, గౌరవంగా ముందుకు సాగాలనే ఉద్దేశ్యంతో శాంతియుతంగా తీసుకున్న నిర్ణయం. అయితే, ఈ విషయంపై ఇప్పటివరకు అనేక నిరాధారమైన హాస్యాస్పదమైన గాసిప్‌లు వచ్చాయి. చిరంజీవి, జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్, నాని సహా అగ్ర నటులు మంత్రి వ్యాఖ్యలపై మండిపడ్డారు. వ్యాఖ్యను పోస్ట్ చేయండి మరోవైపు మాజీ మంత్రి కేటీఆర్ ఎమ్మెల్యే సురేఖకు పరువు నష్టం నోటీసు పంపారు. అధికార కాంగ్రెస్ "అసహ్యకరమైన మరియు వికారం కలిగించే రాజకీయాలని ఆరోపించిన ఆయన, మంత్రిని మానసిక ఆరోగ్య నిపుణుడి వద్దకు పంపాలని దాని నాయకుడు రాహుల్ గాంధీని అభ్యర్థించారు.

## ప్రభుత్వం అంటే పథకాలు పంచడం కాదు

మొదటి పేజీ తరువాయి...

నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం గ్రోత్ రేట్ సాధించిందని, అయితే తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గిందని సీఎం అన్నారు. 2019లో తెలంగాణతో పోల్చితే ఎపి జిఎస్డిపిలో వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేదని ఆ వ్యత్యాసం 2024కు 1.5 శాతానికి పెరిగిందని సీఎం అన్నారు. 2014%-%15 మధ్య ఎపి ప్రజల తలసరి ఆదాయం రూ.93,903 ఉండగా నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో తలసరి ఆదాయం 2019 నాటికి రూ.1,54,031 పెరిగిందని సీఎం అన్నారు. తెలుగుదేశం హయాంలో తలసరి ఆదాయం వృద్ధి 13.21 శాతం ఉండగా గత ప్రభుత్వంలో అది 9.06 శాతం మాత్రమే నమోదు అయ్యింది. ప్రజల తలసరి ఆదాయంలో వృద్ధి పడిపోయి ప్రజల జీవన ప్రమణాలు దెబ్బతిన్నాయన్నారు. నాడు తెలంగాణకు ఎపి మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం కేవలం 0.16 శాతం మాత్రమే ఉంటే గత ప్రభుత్వంలో అది 1.84 శాతానికి పెరిగిందన్నారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఎపి తలసరి ఆదాయంలో 5వ స్థానంలో ఉందని సీఎం అన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సీఎం అధికారులకు సూచించారు. కొన్ని శాఖలు బాగా వెనకబడి ఉన్నాయని, వారు యాక్టివ్ కావాల్సిన అవసరం ఉందని సూచించారు. త్వరలో ఈ మూడు రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలతో రావాలని సీఎం అధికారులను ఆదేశించారు. జనవరిలో పి 4 విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామన్నారు. ఈ విధానం ద్వారా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు ఆర్థికంగా అట్టడుగున ఉన్న 10 శాతం మందిని పైకి తెసుకువచ్చేందుకు సహాయం చేయాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు సంపన్నులు, సంస్థలు సిఎస్ఆర్ ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి, వారికి అవకాశాలు కల్పించడానికి మెంటార్‌లా దోహద పడాలన్నారు.

## సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితోనే నా గొడవ

మొదటి పేజీ తరువాయి...

ధర్మమని వివరించారు. తిరుపతిలో ఏర్పాటు చేసిన వారాహి సభలో ఆయన మాట్లాడారు. ఏడుకొండల వారికి అపచారం జరిగితే మాట్లాడకుండా ఎలా ఉంటాం. అన్నీ ఓట్ల కోసమే చేస్తామా? ఓట్ల కోసమే మాట్లాడతామా? నా జీవితంలో ఇలా మాట్లాడే రోజు వస్తుందని ఊహించలేదు. నాకు అన్యాయం జరిగితే బయటకు రాలేదు. తిరుమలలో అపచారం జరుగుతోంది. సరిదిద్దండి అని గతంలో చెప్పా. పట్టించు కోలేదు. అందుకే 11 సీట్లకే పరిమితమయ్యారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది. కలియుగంలో ధర్మానికి ప్రతిరూపం వేంకటేశ్వరస్వామి అని అన్నారు. ఇతర మతాలను చూసి నేర్చుకోవాలి. సనాతన ధర్మానికి కొన్ని దశాబ్దాలుగా అవమానం జరుగుతూనే ఉంది. మనం గౌరవం ఇవ్వడంలేదు. సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితో గొడవ పెట్టుకోవడానికే వచ్చా. డిప్యూటీ సీఎంగా, జనసేన అధినేతగా ఇక్కడికి రాలేదు. హిందువుగా. భారతీయుడిగా ఇక్కడికి వచ్చా. భిన్నత్వంలో ఏకత్వం చూపేది సనాతనధర్మం. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే అవహేళన చేశారు. తిరుమలకు వెళ్తే నా కుమార్తెతో డిక్లరేషన్ ఇప్పించా. నేను సనాతన ధర్మాన్ని పాటిస్తే అవహేళన చేసి మాట్లాడుతున్నారు. సనాతన ధర్మం కోసం ఏద్కెనా వదులుకుంటా అని పవన్ కల్యాణ్ అన్నారు. దేశంలో హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా చాలా దాడులు జరిగాయి. రాముడిని తిడితే నోరెత్తకూడదు మనది లౌకికవాద దేశం అంటారు. ఇతర మతాల్లో వాళ్ల దేవుడిని తిడితే వదిలేస్తారా? లౌకికవాదం పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు. హిందువులకు అన్యాయం జరిగితే మాట్లాడే హక్కు లేదు? సనాతన ధర్మాన్ని సూడో సెక్యులరిస్టులు విమర్శిస్తున్నారు. సనాతన ధర్మం, హిందూ దేవుళ్లను విమర్శించే వారు ఎక్కువయ్యారు. పాత ఈవో ధర్మారెడ్డి ఏమయ్యారు? ఎందుకు మాట్లాడరు. ఆచారాలు పాటించని వ్యక్తి తిరిదే ఈవోగా ఎందుకు ఉన్నారని పవన్ ప్రశ్నించారు.

## కొరియోగ్రాఫర్ జానీకి... మధ్యంతర బెయిల్

హైదరాబాద్ అక్టోబర్ 3(నిఘా న్యూస్): ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు రంగారెడ్డి కోర్టులో కాస్త ఊరట లభించింది. జానీ మాస్టర్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. కేవలం ఐదు రోజులు మాత్రమే బెయిల్ మంజూరు చేస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. నేషనల్ అవార్డు తీసుకోవడం కోసం జానీ మాస్టర్‌కు ఈనెల 6వ తేదీ నుంచి 10వ తేదీ వరకు రంగారెడ్డి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ప్రస్తుతం చంచల్ గూడా జైలులో జానీ మాస్టర్ ఉన్నారు. బెయిల్ మంజూరు అయిన నేపథ్యంలో 6న జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉంది. కాగా,అసిస్టెంట్ మహిళా కొరియోగ్రాఫర్‌పై లైంగిక దాడి ఆరోపణలు ఎదుర్కుంటున్న జానీ మాస్టర్‌ను గత నెలలో పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. గోవాలో జానీ మాస్టర్‌ను రాజేంద్రనగర్ ఎస్‌వోటీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గోవా స్థానిక కోర్టులో ప్రవేశపెట్టి పీటీ వారెంట్ తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. రాజేంద్రనగర్ సర్కిల్ ఉప్పర్‌పల్లిలోని 13వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ముందు హాజరుపరిచారు. పోలీసులు సమర్పించిన ఆధారాలను పరిశీలించి, ఇరువర్గా ల వాదనలూ విన్న న్యాయమూర్తి.. అక్టోబరు 3వ తేదీ వరకు (14 రోజుల) రిమాండ్ విధించారు. దీంతో ప్రస్తుతం చంచల్‌గూడ్ జైలులో ఉన్నారు. అలాగే జానీ మాస్టర్‌ను కస్టడీకి కోరుతూ పిటిషన్ దాఖలవగా నాలుగు రోజుల పాటు కస్టడీ విధిస్తూ రంగారెడ్డి కోర్టు తీర్పునిచ్చింది. దీంతో జానీమాస్టర్‌ను నాలుగు రోజుల పాటు నార్సింగ్ పోలీసులు విచారించారు. పోలీసుల కస్టడీలో బాధితురాలే తనను వేధింపులకు గురిచేసిందంటూ జానీ మాస్టర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అలాగే ఈ అంశానికి సంబంధించి జానీ మాస్టర్ భార్య సుమలత ఫిల్మ్ ఛాంబర్‌కు ఫిర్యాదు చేసింది. ఐదు సంవత్సరాలుగా నరకం అంటే ఏంటో తనకు చూపించిందని. ఆత్మహత్యాయత్నం చేసుకునే వరకు తీసుకెళ్లిందని పేర్కొంది. తన భర్త జానీపై లేని పోనీ ఆరోపణలు చేసిన మహిళా కొరియోగ్రాఫర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు నేపథ్యంలో సుమలత నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ వివరణ కోరింది. దీంతో వివరణ ఇచ్చేందుకు (బుధవారం) ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ ముందు సుమలత హాజరయ్యారు. మహిళా కొరియోగ్రాఫర్‌కు సంబంధించిన అన్ని ఆధారాలను ఫిల్మ్ ఛాంబర్ కమిటీకి జానీ మాస్టర్ భార్య అందించారు. సుమలత దగ్గర నుంచి ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ కమిటీ సభ్యులు వివరాలు సేకరించారు.

## రైతులను బిచ్చగాళ్లను చేస్తామంటే ఊరుకోము

హైదరాబాద్ అక్టోబర్ 3(నిఘా న్యూస్): ఓఆర్ఆర్ నుంచి రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) వరకు ప్రధానమైన నాలుగు రహదారులు విస్తరణ విషయంలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు వెంటనే నష్టపరిహారం లేదా భూమి కేటాయించాలని మల్కాజ్‌గిరి బిజెపి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భూ నిర్వాసితులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టి రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని హెచ్చరించారు. పేద రైతుల స్థలాలను గుంజుకుని రైతులను బిచ్చగాళ్లను చేస్తానంటే ఎవరు ఊరుకోరని ఆయన హెచ్చరించారు. ఎద్దు ఏడ్చిన వ్యవసాయం, రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదని అన్నారు. హైదరాబాద్ ధర్నాచౌక్‌లో ట్రిపుల్ ఆర్ రోడ్డు విస్తరణ సందర్భంగా భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థలాలు కోల్పోయిన రైతులకు ప్రత్యామ్నాయంగా స్థలాలు, ఆర్థిక సహకారాన్ని అందించాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ట్రిపుల్ ఆర్ చుట్టుపక్కల ఉన్న రైతులంతా పెద్ద సంఖ్యలో ఈ ధర్నాలో పాల్గొన్నారు. ఈ ధర్నాలో బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్,బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పైలా శేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎంపీ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, ఐక్యవేదిక నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. రోడ్డు విస్తరణ సందర్భంగా భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం, స్థలాన్ని కేటాయించాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా రైతులను పట్టించుకోకుండా బిచ్చగాళ్లను చేస్తామంటేఎవరూ ఊరుకోరని ఈటల రాజేందర్ హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వస్తే కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకెళ్లి రీజనల్ రింగ్ రోడ్డు భూ నిర్వాసితులకు తన వంతు న్యాయం చేస్తానని ఈటల రాజేందర్ హామీ ఇచ్చారు.

## సింగిల్ బెంచ్ తీర్పు కొట్టివేత కుదరదన్న హైకోర్టు

మొదటి పేజీ తరువాయి...

తీసుకుంటామని స్పష్టం చేసింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ అసెంబ్లీ సెక్రటరీ హైకోర్టు డివిజన్ బెంచ్‌కు వెళ్లారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులపై స్టే ఇవ్వాలని కోరారు. ఇప్పటికిప్పుడు మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడం కుదరని చెప్పేసింది. తదుపరి వాదనలు 24న వింటామని పేర్కొంది. హైకోర్టులో ఏప్రిల్‌లో పిటిషన్ వేసే నాటికి బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు పార్టీ మారారు. వాళ్లపై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ వేశారు. ఈ పిటిషన్లు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ పిటిషన్లపై ఆగస్టు 7న వాదనలు పూర్తి అయ్యాయి. తర్వాత తీర్పును హైకోర్టు సింగిల్ బెంచ్ రిజ్వర్ చేసింది. సెప్టెంబర్ 9న సోమవారం నాడు తీర్పు వెలువరించింది. ఏప్రిల్ తర్వాత మరికొందరు ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలా వెళ్లి వచ్చిన ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని పీఏసీ ఛైర్మన్‌గా కూడా చేయడం ఈ మధ్య కాలంలో పెను వివాదానికి కారణమైంది. ఆ టైంలో కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తీవ్ర వార్ నడిచింది. తాను ఇంకా బీఆర్ఎస్‌లోనే ఉన్నానంటూ అరికెపూడి వాదిస్తుంటే, లేదు పార్టీ మారుతున్నట్టు కండువా కూడా మార్చుకున్నారని ఆరోపిస్తూ వస్తోంది బీఆర్ఎస్. ఈ వివాదాలు నడుస్తుండగానే అసెంబ్లీ సెక్రటీ అభ్యర్థను హైకోర్టు డివిజన్ బెంచ్ తిరస్కరించడంతో తర్వాత ఏం జరగనుందనే ఆసక్తి మొదల్కెంది.

# రాజరాజేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**రాజమండ్రి, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** దసరా నవరాత్రులు పురస్కరించుకుని రాజమహేంద్రవరం సావిత్రి నగర్ రైల్వే స్టేషన్ రోడ్డులో ఉంటున్న వేదపండితులు బ్రహ్మశ్రీ జటప్రోలు సుబ్రహ్మణ్య శర్మ ఆహ్వానం మేరకు గృహములో కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి అమ్మ వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ. అనంతరం దేవతా స్వరూపాలు, వాటి విశిష్టత గురించి అడిగి తెలుసుకున్నారు. దసరా నవరాత్రి మహోత్సవాలలో భాగంగా ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి వారి గోత్ర నామాలతో వేద పండితులచే నిత్యపారాయణం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జనసేన తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# లడ్డూ కల్తీపై ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన చోడిశెట్టి



**గోకవరం, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో లడ్డులో నెయ్యి కల్తీపై ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన సంగతి అందరికీ తెలిసిందే. ఆ దీక్షకు సంఘీభావంగా గోకవరం టిడిపి నేత చోడిశెట్టి గోపీనాథ్ గుప్తా మూడు రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్షను చేపట్టినారు. గురువారం చేపట్టిన దీక్ష శనివారంతో పూర్తికానుంది. గోకవరంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద మాలను ధరించడం జరిగింది. ఉదయం నుంచి సాయంత్రం వరకు దీక్షలో కూర్చొనున్నారు. ఈ సందర్భంగా గోపీనాథ్ గుప్తా మాట్లాడుతూ లడ్డులో కల్తీ నెయ్యి బాధ్యులు పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. చోడిశెట్టి గోపి ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా తెలుగుదేశం పార్టీ నాయకులు పాలురి బోసు బాబు, బత్తుల సత్తిబాబు, పోసిన ప్రసాద్, రాయవరపు శ్రీనివాసరావు, పైలా శ్రీనివాసరావు, పాలాడి శ్రీనివాసరావు, ఆచంట రాజు,ఇనకోటి దొర,మేడిశెట్టి వీరబాబు, బత్తుల నానాజీ,ముమ్మిడివరపు నారాయణ, పసుమర్తి బుజ్జి,వాకచర్లరవి,గవిని దుర్గా ప్రసాద్ చీకట్ల రాజు తదితరులు తమ మద్దతును ప్రకటించారు.

# ఎస్సీ ఎస్టీలపై దాడులను అరికట్టండి

### ఆర్డీవో కృష్ణ నాయక్ ను కోరిన గొట్టిముక్కల



**కోరుకొండ, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** రాజమహేందవరం రెవిన్యూ డివిజనల్ అధికారిగా నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన కృష్ణ నాయక్ ను గురువారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన డివిజనల్ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గొట్టిముక్కల అనంతరావు. అనంతరావు మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలని, అట్రాసిటీ కేసులపై దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. ఎస్సీ ఎస్టీలపై దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో నాయక్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో ఉన్న సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం పూల మొక్క, కొన్ని నోటు పుస్తకాలు, పెన్నులు అందించి అభినందనలు తెలిపారు.

# డిజిటల్ హెల్త్ కార్డ్.. సర్వేను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ 22 వార్డులో యూనిక్ నెంబర్తో డిజిటల్ కార్ట్ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద మధ్య ధనిక అనే తేడా లేకుండా ప్రతి కుటుంబానికి యూనిక్ నెంబర్తో స్మార్ట్కార్డు ఇవ్వడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని 119 నియోజకవర్గాల్లోని 238 చోట్ల పైలట్ ప్రాజెక్టు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు.నేటి నుండి ఏడో తేదీ వరకు ఎంపిక చేసిన ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో ఇంటింటికి వెళ్లి పకడ్బందీగా వివరాలు సేకరించాలని స్పష్టంచేశారు. కుటుంబ సభ్యుల వివరాల నమోదు తో పాటు మార్పులు చేర్పుల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరావు, వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాషా స్పెషల్ ఆఫీసర్ కాశయ్య కమిషనర్ యాదగిరి మేనేజర్ అంకు షావలి స్థానిక వార్డు కౌన్సిలర్ అంకె పాక నవీన్, రెవెన్యూ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ సీనియర్ నాయకులు మడుగు సాంబమూర్తి బంకు శీను మండల రాము పడదెల నవీన్ పెద్దినేని హరినాథ్ బాబు వార్డు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలల్లో.. 22 వేల కోట్ల అప్పు చేసిన కూటమి

- **కూటమి ప్రభుత్వ పాలనలో అన్ని వర్గాలకూ అన్యాయం**
- **పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి**



పాతపట్నం, అక్టోబరు 3 (నిఘా న్యూస్): ప్రజలకు మాయమాటలు చెప్పి అబద్ధపు హామీలు ఇచ్చి అడ్డగోలుగా అధికారాన్ని అధికారాన్ని కైవసం చేసుకున్న కూటమి ప్రభుత్వం వంద రోజుల పాలనలోనే పూర్తిగా విఫలమయిందని పాతపట్నం మాజీ శాసన సభ్యురాలు రెడ్డి శాంతి అన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేస్తుందని రెడ్డి శాంతి అన్నారు.వారు అధికారం చేపట్టిన కేవలం 3 నెలల్లోనే 22 వేల కోట్లు అప్పు చేశారని,ఇప్పటికీ ఆ అప్పు 27,200 కోట్లకు చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి లేదంటూ విష ప్రచారం చేస్తున్న కూటమి ప్రభుత్వం తమ వంద రోజుల పాలనలో ప్రజలకు చేసిన మేలు ఏమిటని ప్రశ్నించారు. తమ వంద రోజుల పాలనలో సూపర్ 6 హామీలను పక్కన పెట్టి,హింసకే అధిక ప్రదాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. మద్యం ధర క్వార్టర్ బాటిల్ రూ.99 లకే ఇస్తారట.మరి నిత్యావసర వస్తువల ధరల సంగతి ఏమిటని ప్రశ్నించారు. గ్రామీణ అభివృద్ధికి ఊతమిస్తూ గ్రామ స్వరాజ్య స్థాపనే లక్ష్యంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి రోజున 2019 లో నాటి ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయ వ్యవస్థను ప్రారంభించి గ్రామ స్వరాజ్యానికి బాటలు వేస్తే, దానికి పూర్తి భిన్నంగా కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు సర్కార్ ఊరూరా మద్యం దుఖాణాలు, వాడ వాడలా బార్లు వెల్లివిరిసేలా చర్యలకు నడుం బిగిస్తూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రజలకు సరి కొత్త మద్యం కానుకను అందించిందని దుయ్యబట్టారు. జగనన్న ప్రభుత్వ హయాంలో పార్టీలకు అతీతంగా, నిస్వార్ధంగా, పారదర్శకంగా ప్రజల గడప వద్దకే వినూత్న సేవలను అందించి ప్రజల మన్ననలు పొందిన వాలంటీర్ల వ్యవస్థను విపక్ష నాయకులు గతంలో తప్పుబట్టారు. తీరా ఎన్నికలు వచ్చేసరికి వారి అధికారం కోసం ఎన్నికల హామీలలో గ్రామ, వార్డు సచివాలయ వాలంటీర్లను కొనసాగిస్తామని చెప్పడమే కాకుండా వారికి పదివేల రూపాయల గౌరవ భృతి ఇస్తామని చెప్పి తీరా అధికారంలోకి వచ్చి ఆ విషయాన్ని విస్మరించిందని అన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అభివృద్ధికి నోచుకోవటం లేదని, సంక్షేమ పథకాలు అమలు కావట్లేదని కూటమి ప్రభుత్వ పాలనపై రైతులు, మహిళలు, యువత,ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని తెలియజేశారు.సూపర్ సిక్స్ పేరుతో హామీలను ఇచ్చి వాటిని విస్మరిస్తూ ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వంపై త్వరలోనే ప్రజలు తిరగబడతారని హెచ్చరించారు.

# తితిదే ఆధ్వర్యంలో... భగవద్గీత కంఠస్థ పఠన పోటీలు

### తిరుమల ధర్మ ప్రచార పరిషత్ ఇన్చార్జి డా.మల్లు వేంకటరెడ్డి



**కర్నూలు, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** డిసెంబర్ 11న గీత జయంతిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే భగవద్గీత శ్లోక కంఠస్థ పఠన పోటీలకు ఈ సంవత్సరం 6వ అధ్యాయం ఆత్మ సంయమ యోగం, (ధ్యాన యోగం) నుండి పోటీలు నిర్వహిస్తున్నట్లు, అదేవిధంగా సంపూర్ణ భగవద్గీత కంఠస్థం చేసిన వారికి కూడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్య నిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. 6 -7 తరగతులకు ఒక విభాగంగా, 8-9 తరగతులకు ఒక విభాగంగా, 6వ అధ్యాయము ఆత్మ సంయమ యోగంపై పోటీలు నిర్వహిస్తారు. అదేవిధంగా సంపూర్ణంగా భగవద్గీత శ్లోకాలు కంఠస్థం చేసిన వారికి 18 సంవత్సరాల లోపు వారికి ఒక విభాగంగా,18 సంవత్సరాల వయసు పైబడిన వారికి మరొక విభాగంగా పోటీలు నిర్వహించబడును. నాలుగు విభాగాలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు నగదు రూపంలో అందించబడును. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలల యాజమాన్యాలు ఇందుకు సహకరించ గలరని విజ్ఞప్తి చేశారు. పోటీలు నిర్వహించే తేదీలు, వేదిక పది రోజులు ముందుగానే ప్రకటించబడునని తెలిపారు. పూర్తి వివరములకు 9059802265, 9441008677 నెంబర్ కు ఫోన్ చేసి తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# వర్షాకాలంలో ఆరోగ్య జాగ్రత్తలు తప్పనిసరి

### శిశు వైద్యనిపుణులు డా.దుర్గ లత




**రాజేంద్రనగర్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** ముఖ్యంగా కలుషిత నీరు త్రాగడం వలన, కలుషిత ఆహారం తీసుకోవడం వలన, అపరిశుభ్రమైన వాతావరణంలో ఉండడంతో, దోమ కాటు వలన తదితర వ్యాధులు సంక్రమిస్తాయి. కావున చిన్నారులు, పెద్దవారు ఆరోగ్య పద్ధతులను పాటిస్తేనే, తదితర రోగాలు దరి చేరవని ఆసుపత్రి సూపరింటెండెంట్, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ దుర్గ లత స్పష్టం చేశారు. రాజేంద్రనగర్ లోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆసుపత్రి సూపరింటెండెంట్, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ దుర్గ లత ఆరోగ్య కేంద్రంలోని వివిధ వైద్య విభాగాలను పరిశీలించారు. రోగులకు అందుతున్న వైద్య సేవల వివరాలు తెలుసుకున్నారు. అదేవిధంగా చిన్నారులకు వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కలుషిత ఆహారం, కలుషిత నీరు, అపరిశుభ్రత వాతావరణంలో ఉండడం వలన, దోమ కాటు వలన సంక్రమించే వ్యాధులను అనుసరించి వివరించారు. కలుషిత నీరు త్రాగడం వలన, ఈగలు వాలిన ఆహారం తినడం వలన టైఫాయిడ్ జ్వరం వాపిస్తుందని వెల్లడించారు. దీంతోపాటు కలుషిత ఆహారం తీసుకోవడం వలన, తీసుకున్న ఆహారం (ఫుడ్ ఫైజన్ గా) మారి ఆహారమే విషమవుతుందని వివరించారు. తద్వారా ఒక్కోసారి ప్రాణంతక పరిస్థితి దాపురిస్తుందని స్పష్టంగా వివరించారు. అపరిశుభ్రమైన వాతావరణంలో ఉండడం మూలాన దోమల వ్యాప్తి అధికమై, దోమ కాటు వలన డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా (బోదకాలు) తదితర వ్యాధులు సంక్రమించడానికి అవకాశాలు ఉన్నాయని అన్నారు. రోగాలు దరి దాపుల్లోకి రాకుండా ఉండాలంటే పాటించవలసిన ఆరోగ్య పద్ధతులను వెల్లడించారు. వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు, పరిసరాల పరిశుభ్రత పాటించడం విస్మరించకూడదని సూచించారు. ఎప్పటికప్పుడు వండిన వేడి వేడి ఆహారం భుజించడం అలవాటుగా మార్చుకోవాలని తెలిపారు. బయటి ఆహారాన్ని నిషేధించడం ఉత్తమమని హితబోధ చేశారు.

# వెలుగు గుట్టలో వైభవంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు





**వెలుగు గుట్ట, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ క్రికెట్ గ్రౌండ్ ఆనుకుని ఉన్న వెలుగు గుట్ట పచ్చని చెట్ల మధ్యలో ఆహ్లాదకరమైన వాతావరణంలో కొలువు తీరిన శ్రీ దుర్గా పరమేశ్వరి అమ్మ వారు క్రోధి నామ సంవత్సర రోజున భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజున అమ్మ వారు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో కన్నుల పండుగగా భక్తులకు దర్శనం ఇచ్చారు. ఉదయం అమ్మ వారికి పంచామృత అభిషేకము, షోడశ ద్రవ్యాలతో అభిషేకము, విశేష అలంకారము, సుహాసినులతో సామూహిక కుంకుమ అర్చనలు, 18 రకాల విశేషమైన మంగళ హారతులు తీర్థప్రసాద వితరణ భక్తి శ్రద్ధలతో విశేషమైన భక్తుల సమక్షంలో జరిగాయి. అనంతరం చండీ హోమం నిర్వహించారు. మధ్యాహ్నం పూర్ణాహుతీ మహా మంగళహారతి జరిగినది. అనంతరం దాతలచే అన్న ప్రసాద వితరణ ఆ జగన్మాత ప్రసాదంగా భక్తులకు అందించారు. విశేషంగా దేవాలయం నందు నిర్మించిన యాగశాల, వంటశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జన్ని రఘు, గౌరిగే మల్లేష్, రుక్నపాల్ రెడ్డి, విజయ్ కుమార్ సంతోష్, నవీన్, సూర్య ప్రకాష్, కళ్యాణం గీత, లక్ష్మీ కవిత దేవాలయ అర్చక సిబ్బంది పాల్గొన్నారు. నేడు అమ్మ వారు శ్రీ పంచముఖ గాయత్రి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

### మూసీపై రాజకీయం తగదు..

# రాష్ట్ర కాంగ్రెస్ మహిళా నాయకురాలు దేవి రెడ్డి విజితా రెడ్డి



**నల్లకుంట, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** లక్ష 50 వేల కోట్లతో మూసీ ప్రాజెక్ట్ సుందరీకరణ కోసం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే, ఇది చూసి ఓర్వలేక బిఆర్ఎస్, బిజెపి పార్టీల నేతలు పనిగట్టుకుని ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని రాష్ట్ర కాంగ్రెస్ మహిళా నాయకురాలు దేవి రెడ్డి విజితా రెడ్డి అన్నారు. గురువారం నల్లకుంటలో ఆమె మీడియాతో మాట్లాడుతూ మూసీసుందరీ కరణలో భాగంగా అధికారులు అక్కడి ప్రజలను తరలించి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయిస్తున్నారని, ఒక్కో కుటుంబానికి 25వేల నగదు ఇస్తున్నారని తెలిపారు. ప్రత్యామ్నాయం చూపినాకే ప్రజల అంగీకారంతోనే ఇక్కడ పనులు జరుగుతున్నాయన్నారు. మూసీ ప్రాజెక్టు పనులను ప్రజలు హర్షిస్తుంటే, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. కేటీఆర్, హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డిల ఫామ్ హౌజ్ లను కూల్చుతారనే భయంతోనే వారు పేదలను అడ్డుపెట్టుకొని ధర్నాలు, దీక్షలు చేస్తున్నారన్నారు.మూసీ నిర్వాసితులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని, ఎవరు భయపడవద్దన్నారు. మూసీ ప్రాజెక్ట్ పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి ఎంపీ ఈటెల రాజేందర్ లు అవాకులు చివాకులు పేలుతూ రాజకీయం చేస్తున్నారని, ప్రభుత్వం మంచి పని చేస్తే ప్రతిపక్షాలు మద్దతు తెలిపాలన్నారు.ప్రధాని మోడీ సబర్మతి నదిని అభివృద్ధి చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ దిశగా మూసీ సుందరీకరణ పనులను చేపట్టిందన్నారు.

# గెజిట్ లో ఉన్న ధరలే అమలు చేయాలి



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** గెజిట్ లో పేర్కొన్న ధరలకే ఎగ్జిబిషన్ టికెట్ల రేట్లు వుండాలని, 32వ వార్డు కౌన్సిలర్ భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో తమ ప్రభుత్వం వున్న సమయంలో ఎంట్రీ టికెట్ ఫ్రీ చేసి అమలు చేశామని గుర్తు చేశారు. ఆ సమయంలో కూడా ప్రవీణ్ ఎంట్రీ టికెట్ ఫ్రీ చేసి, లోపల జెయింట్ వీల్ లాంటి సామాగ్రి ధరలు అధికంగా విక్రయించారని విమర్శించారని, కానీ ప్రస్తుతం వారి ప్రభుత్వంలో ఎంట్రీ టికెట్ వుందని, లోపల ధరలైనా గెజిట్ ప్రకారం వుండేలా చూడాలని వివరించారు. తాను ఎంట్రీ టికెట్ ఫ్రీ చేయాలని కోరతామన్నారు. అదే విధంగా గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఎగ్జిబిషన్ గుత్తే దారులు బకాయి పడ్డారని తెలిపిన ప్రవీణ్ ఎంట్రీ టికెట్ లేకపోవడం వల్ల కేవలం జీఎస్టీ మాత్రమే తమ వారు చెల్లించలేదని, 2014-19 వరకు కూడా ఎగ్జిబిషన్ గుత్తే దారుల బకాయిలు అన్ని వసూలు చేయాలని కోరి వుంటే హర్షించే వారమన్నారు.

# శ్రీకాకుళంలో దసరాకు ప్రత్యేక బస్ సర్వీసులు

### అదనపు చార్జీలు ఉండవు: జిల్లా ప్రజా రవాణా అధికారి అప్పలరాజు



**శ్రీకాకుళం, అక్టోబరు 3 (నిఘా న్యూస్):** దసరా సందర్భంగా ప్రజలకు మెరుగైన ఆర్టీసీ సేవలు అందించుటకు విశాఖ నుంచి పలు ప్రాంతాలకు 250 ప్రత్యేక బస్సు సర్వీసులు నడపనున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి అప్పలరాజు తెలిపారు.ప్రత్యేక సర్వీసులకు ఎటువంటి అదనపు ఛార్జీలు ఉండవన్నారు. హైదరాబాద్ కు 40 బస్సులు, విజయవాడకు 40 నుంచి 50 బస్సులు, రాజమండ్రి, కాకినాడ సెక్టార్ కు 40 అదనపు బస్సులు నడిపేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.ఉత్తరాంధ్ర జిల్లాలకు రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రత్యేక సర్వీసులు నడుపుతామన్నారు. ప్రయాణికులు ప్రత్యేక బస్సు సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ఆర్టీఐ 19వ వార్షికోత్సవం నిర్వహించాలి



**శ్రీకాకుళం, అక్టోబరు 3 (నిఘా న్యూస్):** ఆర్టీఐ యాక్ట్ 2005 అమలులోకి వచ్చి 19 యేళ్లు పూర్తి అయినందున అక్టోబరు12వ తేదిన 19వ వార్షిక దినోత్సవం జిల్లా స్థాయిలో నిర్వహించాలని సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖ రావు కోరారు.బుధవారం జిల్లా రెవెన్యూ అధికారి కలిసి వినతిపత్రం అందజేశారు. ఆర్టీఐ ఆక్టివిస్టులు, పౌర సమాచార అధికారులు, మొదట అప్పీలెట్ అథారిటీలతో జిల్లా స్థాయి సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో వార్షిక దినోత్సవం నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా కలక్టరు ఛాంబర్ లో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో స.హ.చ.రక్షణ వేదిక జిల్లా కార్యదర్శి ఉప్పాడ సూర్యనారాయణ, చుక్క రాము తదితరులు పాల్గొన్నారు.

# మేఘవరంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం



**శ్రీకాకుళం, అక్టోబరు 3 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లా టెక్కలి మండలం మేఘవరం రైతు సేవ కేంద్రం లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గురుగుబెల్లి రంగారావు,గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వరి పంటలు, వచ్చు చీడపీడలు, వాటి నివారణ విధానాలు గురించి తెలియచేయడం జరిగింది. వరిలో వచ్చు దోమ పోటు నివారణ విధానాలు తెలియచేయడం జరిగింది. వరి పంటకు వచ్చే చీడపీడలు నివారణకు సకాలంలో చర్యలు తీసుకుంటే అధిక దిగుబడులు సాధ్యం అవుతాయని అన్నారు.

# పండగకైనా స్ట్రీట్ లైట్లు వెలిగేనా



**ఇల్లందు, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలోని జెకే ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుండి బాలాజీ రైస్ మిల్లు వరకు గత పది రోజులుగా స్ట్రీట్ లైట్లు వెలగడం లేదని గతంలో కూడా ఇలానే జరిగాయని అప్పుడు ఇప్పుడు పట్టించుకున్న వారే లేరు అంటున్నారు. మెయిన్ రోడ్డు కావడంతో అంతా అంధకారంలా ఉండటంతోజెకే బస్ స్టాప్ లో దిగిన ప్రయాణికులు పాదచారులు వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నామంటున్నారు. ఎవరికి విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్ట్రీట్ లైట్లు పండుగ కైన వెలిగేలా చూడాలని కోరారు.

# పాకాల పంచాయతీలో గ్రామసభ



**చంద్రగిరి, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల పంచాయతీలో గ్రామసభ గురువారం సర్పంచ్ కస్తూరి అధ్యక్షతన పాకాల ఈ.ఓ మోతి నిర్వహించారు. గ్రామ పంచాయతీ నందు ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ లో జరిగిన పనుల గురించి చర్చించడం జరిగిందని,అలాగే హౌసింగ్ సంబంధించి లబ్ధిదారులకు శాంక్షన్ అయ్యి ఉండి ఇల్లు కట్టని వారితో మాట్లాడి కట్టుకోవాలని సూచించామని అన్నారు.పరిసరాల పరిశుభ్రత మీద,ఇంటింటి చెత్త సేకరణ వంటి విషయాలను గురించి గ్రామ సభలో చర్చించడం జరిగిందని పేర్కొన్నారు.ఈ సమావేశములో టిడిపి నాయకుడు రావిళ్ల మోహన్,డి.మోహన్ చౌదరి,డేవిడ్ సురేష్,ఉప సర్పంచ్ ప్రకాష్,వార్డు సభ్యులు,ఎంపీటీసీ సభ్యులు,వెలుగు మహిళ గ్రూపు సభ్యులు,మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి మరణంతో విషాదంలో ఉన్న వారి కుటుంబాన్ని వారి నివాసానికి వెళ్లి పరామర్శించి, పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుదీర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ ఇంచార్జి వజ్రేష్ యాదవ్ తదితరులు ఉన్నారు.

*–ఉప్పల్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):*

## ఘనంగా బతుకమ్మ వేడుకలు



**ఉప్పల్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్ లోని దేవేందర్ నగర్ కాలనీలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను బుధవారం రాత్రి అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అర్ధరాత్రి వరకు బతుకమ్మ పాటలు పాడుతూ మహిళలు పెద్ద ఎత్తునఎంగిలి బతుకమ్మ వేడుకలను జరుపుకున్నారు. ఈ బతుకమ్మ వేడుకల్లో నాయకులు ఐద్వా నాయకులు వినోద, జి.ప్రపూర్ణ, సిపిఎం నాయకులు జీ. భీష్మ చారి, కాలనీ అధ్యక్షులు ఏ కన్నయ్య మహిళలు పాల్గొన్నారు.

## తండా సమస్యలకు శాశ్వత పరిష్కారం



**మల్లాపూర్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ సింగం చెరువు తండాలో వర్షాల కారణంగా గత మూడు నెలల నుండి అస్థవ్యస్థనంగా పెరిగిన చెట్ల కారణంగా దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడ్తున్న తాండ వాసుల సమస్యను గ్రేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తాత్కాలికంగా పరిష్కరంచడం జరిగింది. అదేవిధంగా సింగం చెరువు తాండలో ప్రధాన సమస్యలను తెలుసుకుని వాటిని అతిత్వరలో శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తాండ వాసులకు నెమలి అనిల్ కుమార్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ సెల్ అధ్యక్షులు హెచ్.మహేష్ నాయక్, బాలు నాయక్, కె.రాజు, ఎం.మేగ్నాత జి.రమేష్ నాయక్, లింగరాజ్ బి.రాజు నరేష్, రమేష్, కె.నీరజ్ కె.అజయ్ దాము, జిత్తు ఎం.రాజు, మహారూఫ్, మల్లికార్జున్, లింగ బస్తి వాసులు పాల్గొన్నారు

## ఉద్యాన పంటలను పరిశీలించిన జిల్లా అధికారులు



**చంద్రగిరి, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** పాకాల మండలంలోని వల్లివేడు పంచాయ గ్రామాలలో,చంద్రగిరి మండలం భీమవరంలో ఉద్యాన అధికారి బి.దశరథ రామిరెడ్డి,ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ లు కలిసి ఈ-పంట ద్వారా నమోదు చేసిన ఉద్యాన పంటలను క్షేత్ర స్థాయిలో గురువారం తనిఖీ చేయడం జరిగింది.రైతులు లేత మామిడి తోటలలో కూరగాయలు,పూల తోటలను డ్రిప్ పద్ధతి ద్వారా సాగు చేయడం వలన అధిక దిగుబడులను సాధించవచ్చని తెలిపారు.ఉద్యాన శాఖ వీటి ప్రోత్సాహకానికి కూరగాయల పెంపకానికి ఎకరాకు 8 వేల రూపాయలు,పూల తోటల పెంపకానికి ఎకరాకు 6400,బొప్పాయి సాగుకు రెండు సంవత్సరాలకు కలిపి 24,662 రూపాయల రాయితీని ఇవ్వడం జరుగుతోందని అన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారిణి ఎస్.శైలజ,రైతుసేవా కేంద్రాల సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.

## పడమటి నాయుడు పల్లిలో.. పొలం పిలుస్తుంది కార్యక్రమం

### మండల వ్యవసాయ అధికారి ఎస్ రామ్మోహన్



**మర్రిపాడు, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** మర్రిపాడు మండల పరిధిలోని పడమటి నాయుడు పల్లి చుంచులూరు గ్రామాలలో గురువారంపొలం పిలుస్తుంది కార్యక్రమం స్థానిక ఏ.ఓ.రామ్మోహన్, ఏ ఈ ఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గ్రామస్తులు కలిసి నిర్వహించారు. పడమటి నాయుడు పల్లి చుంచులూరు గ్రామాలలో వరి మరియు మిరప పంట పరిశీలించారు, మిరప పంటలో పై ముడత గమనించి దాని నివారణకు బులుగు, పసుపు రంగు జిగురు అట్టలను ఎకరాకి 20 పెట్టుకోవాలని, ఒక లీటర్ వేప నూనె, ఎకరానికి పిచికారి చేయాలి. అని మరియు ఫిప్రొనిల్ లీటర్ నీటికి 2ఎంఎల్పిచికారిచేసుకోవాల్సిందిగా ఏ.ఓ.రామ్మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కీటక శాస్త్రవేత్త సురేఖ, మండల వ్యవసాయ అధికారి ఎస్ రామ్మోహన్, ఏ ఈ ఓ వెంకటేశ్వర్లు అనుబంధ శాఖలు అయినా సంబంధిత శాఖల అధికారులు గ్రామ నాయకులు, గ్రామ రైతు సోదరులు పాల్గొన్నారు.

# హొంగార్డ్ గోపాల్... వైద్యం ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుంది

### జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి, సెప్టెంబర్ 3 (నిఘా న్యూస్):** మల్కాపూర్ పెద్ద చెరువు వద్ద అక్రమ కట్టడాల కూల్చివేత సమయంలో అనుకోకుండా జరిగిన ప్రమాదంలో హొంగార్డ్ గోపాల్‌కు గాయాలు కావడంతో సంగారెడ్డిలోని ప్రముఖ ఆసుపత్రి కి తరలించడం జరిగింది. జిల్లా ఎస్పీ రూపేష్ ఆ ఆసుపత్రికి వెళ్లి హొమ్ గార్డ్ ను పరిశీలించి అతన్ని వెంటనే గచ్చిబౌలి లోని ఏజీ ఆసుపత్రికి తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. ఏ ఐ జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాల్ ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ రూపేష్ పరామర్శించారు. గోపాల్‌కు అందుతున్న చికిత్సపై వారు ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డితో చర్చలు జరిపారు. గోపాల్‌కు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వైద్యులు గోపాల్ త్వరగా కోలుకుంటారని, రెండు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు హొంగార్డు గోపాల్‌కు జరిగే అన్ని వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యంతో, న్యూరో సర్జన్ డాక్టర్లతోనూ జిల్లా వైద్యాధికారులు ఎప్పటి కప్పుడు చర్చలు జరిపి, గోపాల్ ఆరోగ్య పరిస్థితిని ఆయనకు అవసరమైన అన్ని చికిత్సలు అందేలా చర్యలుతీసుకుంటు న్నామన్నారు. గోపాల్ పూర్తి ఆరోగ్యానికి అవసరమైన అన్ని సేవలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఆయనకు అవసరమైన స్పీచ్ థెరపీ, ఫిజియోథెరపీ వంటి సదుపాయాలు కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు. గోపాల్ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ, ఆయన్ను పూర్తిగా కోలుకునే వరకు అన్ని సౌకర్యాలు అందిస్తామని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూ గోపాల్ ఆరోగ్య విషయమై ఎస్ఐ స్థాయి అధికారిచే నిత్యం పర్యవేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరుగుతుందని, పోలీసు శాఖ అతనికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని, సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారిణి గాయత్రి, ఏ ఐ జి ఆసుపత్రి వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### సిహెచ్ఓ రాజ రాజేశ్వరి



**చాపాడు, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** వర్షాకాలంలో ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని, దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చాపాడు మండలం లోని ఆల్లాడుపల్లె బిసి కాలనీలో లార్వా ఫీవర్ సర్వే లు చేసి ప్రజలకు అవగాహన కల్పించినట్లు విలేజ్ హెల్త్ క్లినిక్, సి హెచ్ ఓ రాజ రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా సి హెచ్ ఓ రాజరాజేశ్వరి మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జలుబు, దగ్గు, లాంటివి వచ్చినప్పుడు నీటిని కాచుకొని చల్లార్చి తాగాలని, జ్వరం, తలనొప్పి, ఒళ్ళునొప్పులు వచ్చినప్పుడు, మన గ్రామంలో ఉండే విలేజ్ హెల్త్ క్లినిక్ వచ్చి పరీక్షలు చేయించుకొని చికిత్సలు పొందాలన్నారు. బి సి కాలనీలో లార్వా లను తొలగించినట్లు తెలిపారు. అనారోగ్యం కలిగినప్పుడు పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలని రాజరాజేశ్వరి ప్రజలకు వివరించారు. దోమల వలన మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు, వ్యాధులు కలుగుతాయని ఆమె ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ యం విజయ కుమారి, ఆశా కార్యకర్త నరసమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సురేఖ బహిరంగ క్షమాపణ చెప్పాలి

### బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి



**అనంతగిరి, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** అనంతగిరి హైడ్రా దృష్టి మరల్చేందుకే మంత్రి కొండా సురేఖతో హీరో నాగచైతన్య,హీరోయిన్ సమంత విడిపోవడానికి కారణం కేటీఆర్ ఏ అని కాంగ్రెస్ ప్రభుత్వం అనుచిత వ్యాఖ్యలు చేయించిందని,తక్షణమే మంత్రి చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని అనంతగిరి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్లా భూపాల్ రెడ్డి అన్నారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చెమటోడ్చి కష్టపడి రూపాయి రూపాయి కూడ పెట్టి ఇండ్లు కట్టుకుంటే ప్రభుత్వం కనీస కనికరం లేకుండా వేరే ప్రత్యామ్నాయ మార్గం చూపకుండా నిర్ధాక్షణంగా ఇండ్లను కండ్ల ముందే కూల్చివేయడంతో అనేకమంది నిరుపేదలు రోడ్డున పడ్డారని పేర్కొన్నారు.ప్రభుత్వ నిబంధన ప్రకారం అక్రమ కట్టడాలు అని తెలిసినప్పుడు వారికి కనీసం వేరే షెల్టర్ చూపించకుండా వారిని వీధిన పడేయడం సమంజసం కాదన్నారు.ఇదే విషయమై హైకోర్టు సైతం తీవ్రస్థాయిలో మందలించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై రాష్ట్రవ్యాప్తంగా పూర్తిస్థాయిలో తీవ్ర వ్యతిరేకత వస్తున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కావాలని హీరోయిన్ సమంత,నాగ చైతన్య పేర్లను బయటకు తీసుకువచ్చి వారి దాంపత్య జీవితం విడాకులపై అనుచిత వ్యాఖ్యలు చేయించారని ఆయన ఆరోపించారు. ఒక మంత్రి స్థానంలో ఉన్న వ్యక్తి ఈ విధంగా మరో మహిళపై వ్యాఖ్యలు చేయడం సమర్థనియం కాదన్నారు.తక్షణమే మంత్రి సురేఖ తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని మాజీమంత్రి కేటీఆర్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.

# బోడుప్పల్ కు నిధులు కేటాయించాలని విజ్ఞప్తి

### ముఖ్యమంత్రిని కలిసిన బోడుప్పల్ మేయర్ తోటకూర అజయ్



**బోడుప్పల్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరుతూ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి నివాసంలో శాసన మండలి విప్ పట్నం మహేందర్ రెడ్డి, టీ.పీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డిలతో కలిసి బోడుప్పల్ కార్పొరేషన్ అభివృద్ధికి కావాల్సిన నిధుల కోసం విజ్ఞప్తి చేశారు. బోడుప్పల్ కార్పొరేషన్ లో ప్రధాన సమస్యలైన ఎస్ ఎన్ డి పి ప్రాజెక్టును పూర్తి చేసి ముంపు ప్రాంతాల సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. అదే విధంగా బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని దళితులకు చెందిన అసైన్డ్ భూములకు పరిష్కారం చూపి వారికి న్యాయం చేసేలా చొరవ చూపాలని కోరినట్లు ఆయన తెలిపారు. అదే విధంగా గత కొన్ని సంవత్సరాలుగా బోడుప్పల్ లో పది వేల కుటుంబాలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య అయిన వక్ఫ్ భూమి సమస్యకు పరిష్కారం చూపి అక్కడి ప్రజలకు న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.

# పెబ్బేరులో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**పెబ్బేరు, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో శరన్నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా పెబ్బేరులో భవాని సేన యూత్ సభ్యులు, శ్రీ తోగుట వీర క్షేత్రియ సంఘం సభ్యులు,శ్రీ వాసవి మాత ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం నుంచికలశాలతో,బతుకమ్మలతో, భజన కీర్తనలతో అమ్మవారిని పురువీదుదుల గుండా ఊరేగిస్తూ స్థానిక సుభాష్ చౌరస్తా వద్ద నుంచి భవాని సేన సభ్యులు ఏర్పాటు చేసిన చిన్న చౌడేశ్వరి దేవి ఆలయంలోకి విగ్రహాన్ని నిలబెట్టారు. తోగుట వీర క్షత్రియులు ఏర్పాటుచేసిన విగ్రహ ఊరేగింపు, కలషాలతో శ్రీ తోగుట చౌడేశ్వరి దేవి ఆలయం వరకు శోభయాత్ర గా ఈ కార్యక్రమం ముగిసింది.అనంతరంశ్రీవాసవిమాత ఆలయ కమిటీ సభ్యులు బతుకమ్మలతో, కలశాలతో అంగరంగ వైభవంగా శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయం నుంచి బతుకమ్మలను ఆడుతూ, శ్రీ వాసవి మాత ఆలయం వరకు శోభయాత్ర చేశారు.ఈ కార్యక్రమంలో పెబ్బేర్ వివిధ ఆలయాల కమిటీ సభ్యులు, హిందూ జాగృతం సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రం గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

### ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ



**కోరుకొండ, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** రాజానగరం మండలం, పుణ్యక్షేత్రం గ్రామంలో జరిగిన గ్రామసభలో పాల్గొన్న స్థానిక శాసన సభ్యులు బత్తుల బలరామకృష్ణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభ ద్వారా కొత్త పనులను, పుంత రోడ్లు, సిసి రోడ్లు, డ్రైన్లు, చెరువులు ఆధునీకరణ, కాలవల మరమ్మత్తులు, పంట కాలువల మరమ్మత్తులు, మంచినీటి సమస్యలపై అప్లై చేసుకోవచ్చు అని చెప్పారు అలాగే ఈ గ్రామ సభలో పుణ్యక్షేత్రం గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ త్వరిత గతిన సమస్యలను పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో నిర్వీర్యం అయిపోయిందని దాన్ని సరి చేసే బాధ్యత పాలకులు, అధికారులతో పాటు ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా శాసనసభ్యులు పిలుపునిచ్చారు.

## వైకుంఠ ధామాలలో.. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట




**చిలుకానగర్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీలో గౌడ కులస్తుల స్మశాన వాటికలో నూతనంగా వేయిస్తున్న బోరును చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ డివిజన్లోని అన్ని కులాల వారి స్మశాన వాటికల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సహకారంతో వారి ప్రత్యేక చొరవతో నిధులు పెద్ద ఎత్తున సమకూర్చడం జరుగుతున్నది. అదేవిధంగా గౌడ కులస్తుల స్మశాన వాటిక స్థలంలో ప్రహరీ గోడ, గేటు, నూతన స్నానాల గదులు మొదలగు వసతులకు అన్ని చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కోకొండ జగన్, గౌడ సంఘం సభ్యులు బజారు జగన్నాథ గౌడ్, బజార్ మురళి గౌడ్, బూత్కూరు నవీన్ గౌడ్, పండ్ల కిషన్ గౌడ్, పంజాల శ్రవణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయిబాబా వారి 106 మహా సమాధి ఉత్సవాలు



**గోల్నాక, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** గోల్నాక శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో ఈనెల 10,12 తేదీలలో శ్రీ సాయిబాబా వారి 106 వ మహాసమాధి ఉత్సవాలను, దేవాలయ 36వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు కలిదిండి రామరాజు తెలిపారు. గురువారం దేవాలయానికి వచ్చిన భక్తులకు ఆయన ఆహ్వాన పత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తేదీ గురువారం దేవాలయంలో ప్రత్యేక పూజలు, హారతులు జరుగుతాయన్నారు. 12వ తేదీ శనివారం విజయదశమి సందర్భంగా దేవాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు సాయి నామ యజ్ఞం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబా వారి కృపకు పాత్రులు కావాలన్నారు. యజ్ఞ కార్యక్రమంలో పాల్గొనే భక్తులు ముందుగానే దేవాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ గోవింద్ రాజ్, పండిత్ ఓంకార్, సౌరబ్, అంజలి దేవి, గోపాలకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**అంబర్ పేట, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** అంబర్ పేట్ మహంకాళి దేవాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలను పురస్కరించుకొని మొదటి రోజు గురువారం మహంకాళి అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమార్చన, హోమాధి కార్యక్రమాలు జరిగాయి. ఈ హోమాధి కార్యక్రమంలో జస్వాల్ గార్డెన్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు చింతల శ్రీనివాస్ ముదిరాజ్ దంపతులతో పాటుపలు జంటలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ పుల్ల నారాయణస్వామి, లీలాదేవి దంపతులు మహంకాళి అమ్మవారికి ఐదున్నర తులాల బంగారు జడను కానుకగా సమర్పించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన సేవాసమితి చైర్మన్ జ్ఞానేశ్వర్ గౌడ్, వైస్ చైర్మన్ లక్ష్మణ్ గౌడ్, చీఫ్ అడ్వైజర్ దుర్గ ప్రసాద్ రెడ్డి, అధ్యక్షుడు శంకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు రంగంపల్లి రాజు, ప్రధాన కార్యదర్శి బింది మల్లికార్జున్ గౌడ్, కార్యదర్శి చెంగలి సుధాకర్, కార్యనిర్వాహక కార్యదర్శి దోమకొండ కిషోర్, కోశాధికారి గడ్డం శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొని భక్తులకు అసౌకర్యం కలకుండా చర్యలు తీసుకున్నారు.

## చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కి కృషి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 3 (నిఘా న్యూస్):** చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కి కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం చర్లపల్లి డివిజన్ లోని సిరి గార్డెన్ లో కాప్రా స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి టీజీఐఐసిసి చైర్మెన్ నిర్మలారెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హాజరై నూతన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు. ఇండస్ట్రియల్ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే సుభాస్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు,పావని రెడ్డి, టిఐఐఎఫ్ ప్రెసిడెంట్ సుధీర్ రెడ్డి, గోపాల్ రావు , ఐఏఐఏ కమిషనర్ ప్రభాకర్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ నూతన అధ్యక్షుడు యాదయ్య, ఉపాధ్యక్షుడు మచ్చ అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విద్యాసాగర్, దామోదర్ చారి కమిటీ సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రికి బాలాపూర్ లడ్డు




**బాలాపూర్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని హైదరాబాద్ లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయములో కలిసి శాలువా కప్పి బాలాపూర్ గణేష్ మహిమాన్విత, పవిత్ర మైన లడ్డూను అందించారు. ఈ సందర్భంగా ఆయన లడ్డూ విజేత, బిజెపి నేత కోలన్ శంకర్ రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సూర్య ప్రకాష్, గోవర్ధన్ రెడ్డి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు



**నారాయణపేట, అక్టోంబర్ 3 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎస్ఐ గాయత్రి ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ముమ్మరంగా వాహనాల తనిఖీ లు నిర్వహించడం జరిగింది. పలు వాహనదారులకు బ్రీత్ అనలైజర్ తో డ్రంకన్ కండిషన్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా శిక్షణ ఎస్సై గాయత్రి మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని మద్యం సేవించి వాహనాలు నడిపితే రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే అవకాశం ఉంటుందని తెలిపారు. కావున వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని వాహనదారులకు సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారికి జరిమానా తో పాటు జైల్ శిక్ష విధించడం జరుగుతుందని, మద్యం సేవించిన కేసులు పునరావృత్తం అయితే వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందని దాంతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు.

## శిల్పారామంలో దసరా బతుకమ్మ ఉత్సవాలు



**ఉప్పల్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామం లో బతుకమ్మ, దసరా ఉత్సవాలు రెండవ రోజు గురువారం శ్రీ మానస కూచిపూడి డాన్స్ స్కూల్ కుమారి ప్రణవి తుమ్మాటి శిష్య బృందం ఎంతగానో అలరించింది. అంబ పరాకు, మూషిక వాహన, ముద్దుగారే యశోద, వినాయక కౌతం, గణేశా పంచరత్న, మరకతమణిమయ, మీనాక్షి పంచరత్న, గరుడ గమన, శివ స్తోత్రం, ఆలోకయెహ్, బిందుమాలిని తిల్లాన అంశాలను ప్రదర్శించి కళాకారులూ శ్రీవిద్య, శాన్వి, పవిత్ర, స్నేహ, దీప్తి, హిమజ, హర్షిత, రోహన్, శ్రీమయి మొదలైనవారు మెప్పించారు. శిల్పారామం మహిళా సిబ్బంది బతుకమ్మను పేర్చి సందర్శకులతో ఆడుకున్నారు.

# వందేళ్ళ మున్సిపాలిటీలో అధ్వాన్నంగా డ్రైనేజీ వ్యవస్థ

- విజ్రంభిస్తున్న దోమలు
- రోజురోజుకు పెరుగుతున్న విష జ్వరాలు
- పట్టించుకోని అధికారులు

**ప్రొద్దుటూరు, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** వందేళ్ళు దాటిన మున్సిపాలిటీ ప్రొద్దుటూరు కానీ పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దోమలు వ్యాపించి రోగాల బారిన పడుతున్నామని భయాందోళన చెందుతున్నారు. అధికారులు, పాలకులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. వారు స్పందించి పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచి తమను ఇబ్బందుల నుంచి బయటపడేయాలని, రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. పట్టణంలో కాఫీ షాపులు , హెూటల్స్, కూరగాయలు, మాంసం దుకాణాల నిర్వాహకులు ఇలా పలు వ్యాపారులు వ్యర్థాలను రోడ్ల పక్కనే పడేస్తున్నారు. దీంతో వ్యర్థాలు చెత్త రోడ్డు పక్కనే పేరుకుపోయిన స్థానికులు, వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దోమలు వ్యాప్తి చెందడంతో రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏదైనా అంటు వ్యాధి వచ్చినప్పుడు మాత్రమే అధికారులు హడావిడి చేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. పట్టణంలోని ప్రజలు డెంగీ, డయారియా, టైఫాయిడ్ వంటి విష జ్వరాల బారిన పడ్డారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టుపక్కల, పరిసర ప్రాంతాల్లోని చెత్తాచెదారం దర్శనమిస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. ఎటుచూసినా చెత్తాచెదారం కాలువలలో ప్లాస్టిక్ వ్యర్థాలు కనబడుతున్నా కనీసం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సచివాలయ వద్ద, ప్రభుత్వ భవనాల వద్ద అపరిశుభ్రత వాతావరణం కనిపిస్తుందని ప్రజలు వాపోతున్నారు. మున్సిపల్ అధికారులు, తాహసిల్దారు, ఎంపీడీవో, వైద్యులు కలిసి సమూహంగా ఏర్పడి రోజుకు ఒక చోట పర్యటించి రోడ్లపై చెత్తాచెదారం వేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని ప్రజలు కోరుతున్నారు. రోడ్లపై చెత్త



తొలగించాలని కోరుతున్నారు. అపరిశుధ్యంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ కూడా అంతంత మాత్రమే ఉందన్నారు. చిన్న వర్షం కురిసిన రోడ్లపై నీరు నిలిచిపోతుంది. దీంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పట్టణంతో సహా అన్ని గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా దర్శనమిస్తున్నాయి. ఆయా సిబ్బంది తూతూ మంత్రంగా పనిచేస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. సిబ్బందితో పూర్తిస్థాయిలో పనులు చేయించే పరిస్థితి పాలకుల్లో, అధికారుల్లో కనిపించడం లేదని ప్రజలు చెబుతున్నారు. ప్రభుత్వాలు పాలకులు మారుతున్న గ్రామాల్లో పరిస్థితి మారలేదని, ఆ మెరకు ఎవరు చర్యలు తీసుకోవడం లేదని పట్టణ, మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు, పాలకులు స్పందించి పారిశుద్ధ్యన్ని మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుని, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా ఉండేలా చూసి తమకు ఇబ్బందులు లేకుండా రోగాల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## ఘనంగా ప్రారంభమైన నవరాత్రి ఉత్సవాలు

**గోకవరం, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** సిరులు కురిపించే చల్లని తల్లిగా కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా ప్రసిద్ధి చెందిన గోకవరం దేవిచౌక్ శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం వద్ద దేవి నవరాత్రి మహెూత్సవాలు గురువారం అంగరంగ, వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు, పద్మావతి దేవి గంగారత్నం దంపతులు, గ్రామ పెద్దలు ఇనకోటి పెద్దులు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 12వ తేదీ వరకు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి భారీ ఏర్పాట్లు చేశారు. ఆలయం మొత్తం విద్యుత్ దీపాలతో



ఎంతో వైభవంగా అలంకరించారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లును ఆలయ కమిటీ సభ్యులు చేపట్టారు. అలాగే రెండోవ రోజు శుక్రవారం కనకదుర్గమ్మ వారికి నవరత్న ఖచిత స్వర్ణ కిరీటాన్ని అలంకరించడం జరుగుతుందని, ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, భక్తులు, మహిళలందరూ తరలిరావాలని రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, దేవిచౌక్ సేవకులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను నిలిపి వేయాలని కలెక్టర్ కు ఫిర్యాదు

**మేడ్చల్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలోని సర్వే నంబర్ 626లో చేపడుతున్న అక్రమ నిర్మాణాలను ఆపివేయాలని కోరుతూ గ్రామస్తురాలు మండల నాగమణి జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్ కు గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ గ్రామ పరిధిలో సర్వే నంబర్ 626లో ఒక ఎకరా 35గుంటల భూమి ఉందని తెలిపారు. ఈ స్థలంపై కోర్టులో కేసు నడుస్తుందని అన్నారు. అయినప్పటికీ ఈ స్థలంలో సమృద్ధి ఫుడ్ గ్రోసరీస్ ప్రతినిధి అలమలకల విష్ణుమూర్తి,వెలిచాల రాజశ్రీ లు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వెల్లడించారు. ఈ అక్రమ నిర్మాణాలపై సమగ్ర విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని మండల నాగమణి జిల్లా కలెక్టర్, మున్సిపల్ మున్సిపల్ కమిషనర్ కు అందజేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. మండల నాగమణి మాట్లాడుతూ స్థల వివాదం కోర్టు కేసు పెండింగ్ ఉండగా నిర్మాణాలు చేపట్టడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. కమ్మరి రాములు అనే వ్యక్తి నకిలీ పత్రాలను సృష్టించి వెలుచల రాజశ్రీకి 1.35 గుంటల స్థలాన్ని విక్రయించారని తెలియజేశారు. ఈ స్థలంలో నుండి వెలిచల రాజశ్రీ 15 వందల గజాలు అలమలకల విష్ణుమూర్తి కొనుగోలు చేశారని తెలిపారు. ఈ విషయంలో రెవెన్యూ,మున్సిపల్ అధికారులు సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## బునాదిగాని కాలువ పనులు పూర్తి చేయండి



**వలిగొండ, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం బునాదిగాని కాలువ పనులను వెంటనే పూర్తి చేయాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేసింది. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐదు మండలాల కార్యదర్శుల, జిల్లా కార్యవర్గ సభ్యుల సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు మండలం, మోత్కూరు, మోటకొండూరు, వలిగొండ, అడ్డగూడూరు మండలాల్లో బునాది కాల్వ పనుల ద్వారా త్రాగు సాగునీరు అందేలా బునాదికాలువలో పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. ఆనాడు రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2005లో వారు ప్రారంభించి కాల్వ ఎస్టిమేషన్ ప్రకారం14 కోట్లు కేటాయించినారు 2014లో కేసీఆర్ ప్రభుత్వం ఏర్పడినంక రీ ఎస్టిమేషన్ వేసి 71 కోట్లు ప్రకటించి అందులో 31 కోట్లు విడుదల చేసినారు అందుకు పూర్తి కాకుండా నిలిచిపోయింది బునాది కాలువ పనులకు 269 కోట్ల నిధులతో పనులు పూర్తికావని, 400 కోట్ల వరకు బునాది కాల్వ పనులకు నిధులు పెంచాలని కోరారు. ఆత్మకూరు సిపిఐ మండల కార్యదర్శి మారుపాక వెంకటేశం అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు,బోడ సుదర్శన్, కుస్మని హరిచంద్ర,వలిగొండమండలకార్యదర్శి,పోలేపాక యాదయ్య, మోటకొండూరు మండల సహాయ కారదర్శి ఆలేటి బాలరాజు, జిల్లా మహిళాసంఘం గౌరవ అధ్యక్షురాలు గుర్రం రాజమణి తదితరులు పాల్గొన్నారు.

# సమాజ అభివృద్ధికి ఓటు కీలకం



### డిప్యూటీ తహశీల్దార్ నారాయణ రావు

**రాయచోటి, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** పద్దెనిమిదేళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని వీరబల్లి డిప్యూటి తహశీల్దార్ వెంకట నారాయణరావు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎస్డికేఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో విద్యార్థులకు ఓటు హక్కు నమోదు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఓటు హక్కు ద్వార సమర్థవంతమైన పాలకులను ఎన్నుకుంటే భావి తరాల భవిష్యత్తు బాగుపడుతుందని తెలిపారు. ఎస్డికేఆర్ డిగ్రీ కళాశాల డైరెక్టర్ రవి శేఖర్ రెడ్డి మాట్లాడుతు ప్రజల చేత ప్రజల కోసం కృషి చేసే మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకోవలంటే ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విఆర్డిఎస్ సురేంద్రరెడ్డి మాట్లాడుతు ఓటు హక్కు రాజ్యాంగం పౌరులకు కల్పించిన గొప్ప ఆయుధమన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ పెంచలయ్య విఆర్వోలు లోకనాథ్ రెడ్డి, శివశంకర్ ,కంప్యూటర్ ఆపరేటర్ బాలకృష్ణ కళాశాల అధ్యాపకులు గీత, అంజలి, లక్ష్మణ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.




తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సన్మానించిన రాష్ట్ర కాంగ్రెస్ ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ కట్టెల సుభాష్ తదితరులు.

*-అంబర్ పేట్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):*

## మంత్రి ఉత్తమ్ ను పరామర్శించిన జవ్వాజి



**మధిర, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి తండ్రి పురుషోత్తం రెడ్డి ఇటీవల మృతి చెందారు. ఈ నేపథ్యంలో గురువారం రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి ప్రధాన అనుచరుడు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జవ్వాజి ఆనందరావు హైదరాబాద్ లోని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇంటికి వెళ్లి పరామర్శించారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో పాటు వారి కుటుంబ సభ్యులతో ఆనందరావు మాట్లాడారు. పురుషోత్తం రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. మంత్రి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి టీం సభ్యులు పాల్గొన్నారు.



పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని తట్టి అన్నారం జే కన్వెన్షన్ హాల్ లో గురువారం 12 కాలనీల సంక్షేమ సంఘాలతో పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ్ శేఖర్ రెడ్డి, కమీషనర్ ఎస్.రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

*అబ్దుల్లాపూర్ మెట్ అక్టోబర్ 3(నిఘా న్యూస్):*


## సర్వోదయ నగర్ లో బతుకమ్మ సంబరాలు



**బాలాపూర్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణలో ప్రధాన పండుగలలో ప్రకృతిని ఆరాధించే పండుగ అయిన బతుకమ్మ పండుగ మహిళలకు ఒక ప్రత్యేకమైన పండుగగా నిలుస్తుంది. ఆడపడుచులంతా అందంగా ముస్తాబై పూలతో చేసిన బతుకమ్మలతో ఒకచోటకు చేరి పాటలతో ఆడుతూ అంగరంగ వైభవంగా ఈ బతుకమ్మ పండుగను నిర్వహిస్తారు. ఎంగిలిపూల బతుకమ్మ పండుగను పురస్కరించుకొని మీర్పేట్ కార్పొరేషన్ 44వ డివిజన్ సర్వోదయ నగర్ కాలనీ మహిళలంతా కలిసి తీరొక్క పూలతో పేర్చిన తమ బతుకమ్మలతో ఒకచోటకు చేరి అంగరంగ వైభవంగా ఆనంద ఆటపాటలతో సాంప్రదాయబద్ధంగా ప్రకృతి సౌందర్యాన్ని కీర్తిస్తూ బతుకమ్మ పండుగను నిర్వహించారు.

## పండగకు ఊరికి వెళ్తున్నారా.. ఆర్టీసీని సద్వినియోగం చేసుకోండి

### మేడ్చల్ డిపో మేనేజర్ ఏ.సుధాకర్




**మేడ్చల్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** దసరా పండుగ సందర్భంగా సొంత ఊర్లకు వెళ్లే కాలేజీ, హాస్టల్ మహిళలు, విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం 30 నుండి 40 మంది ఉన్నట్లయితే ఉన్న చోటునుండి రాష్ట్రం లోని ఏ ప్రాంతానికైనా ఒక్క రోజు ముందు తెలిపిన యెడల మేడ్చల్ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్నామని వీటిని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ డిపో మేనేజర్ ఏ.సుధాకర్ తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం ఉంటుందని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ డిపో మేనేజర్ ఎ.సుధాకర్ కోరారు.

# అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి శోభ

- దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

**విజయవాడ, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా మొదలయ్యాయి. ప్రధాన ఆలయాల్లో శరన్నవరాత్రి వేడుకలు సాగుతున్నాయి. ఈ నెల 3 నుంచి 11వ తేదీ వరకు నిర్వహించే ఉత్సవాల్లో అమ్మవారు రోజుకో రూపంలో దర్శనం ఇవ్వనున్నారు. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో దేవీనవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఏపీలోని పలు అమ్మవారి ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాల సందడి నెలకొంది. తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు జరగనున్నాయి. రాష్ట్రంలోని ప్రముఖ ఆలయాల్లో ఇప్పటికే శరన్నవరాత్రి ఉత్సవాలు మొదలయ్యాయి. తెల్లవారుజాము నుంచే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు. వివిధ నైవేద్యాలను సమర్పించారు. భక్తులు కూడా తెల్లవారుజాము నుంచే ఆలయాలకు క్యూ కట్టారు. ఉత్సవాల్లో భాగంగా రోజుకొక రూపంలో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. తొమ్మిది రోజుల పాటు వివిధ రూపాలలో భక్తులకు దర్శనమిస్తుంటారు అమ్మవారు. నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమవగా.. చివరి రోజు దుర్గాష్టమితో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి. ఈరోజు ఒక్కో ఆలయంలో ఒక్కో రూపంలో ఆ దుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తారు. తొలిరోజు విజయవాడలో శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు దర్శనమిస్తున్నారు. ఇంద్రకీలాద్రి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారికి స్నాపనాభిషేకం అనంతరం 9 గంటలకు దర్శన భాగ్యం కల్పించారు. తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్న అమ్మవారిని చూసేందుకు తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే వినాయకుని గుడి వద్ద నుంచి క్యూ లైన్‌లో భక్తులు వేచి ఉన్నారు. శ్రీశైలం శ్రీ భ్రమరాంభికా మల్లికార్జున స్వామి దేవాలయంలో దసరా దేవిశరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా మొదలయ్యాయి. శ్రీస్వామి, అమ్మవారి యాగశాల ప్రవేశంతో ప్రత్యేక పూజలు చేసి దసరా ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు అర్చకులు. దసరా మహోత్సవాలను ఆలయ అర్చకులు, ఈవో పెద్దిరాజు దంపతులు ప్రారంభించారు. ఈరోజు సాయంత్రం శైలపుత్రిగా భ్రమరాంబికాదేవి భక్తులకు దర్శనమివనున్నారు. బృంగివాహనంపై కన్నులపండువగా శ్రీస్వామి అమ్మవార్ల గ్రామోత్సవం జరుగనుంది. ఏలూరు జిల్లాలో ఈరోజు నుంచి ఈ నెల 12 వరకు ద్వారకాతిరుమల కుంకుళ్లమ్మ ఆలయంలో దసరా శర్నవరాత్రి ఉత్సవాలు జరుగనున్నాయి. ఉత్సవాలలో రోజుకోక అలంకరణలో భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం కలుగనుంది. ఈరోజు శ్రీ బాలాత్రిపుర సుందరీ దేవి అలంకరణలో భక్తులకు కుంకుళ్లమ్మ దర్శనమిస్తున్నారు. ఆ దేవదేవి దర్శనం కోసం భక్తులు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈరోజు శ్రీ సువర్ణ రజిత కవచ అలంకారణలో



భక్తులకు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారు దర్శనమిస్తున్నారు. అమ్మవారి దర్శనం కోసం ఆలయానికి భక్తులు పోటెత్తారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలో కలకత్తా కాళీమాతగా కొలవబడుతున్న ఈడేపల్లిలోని శ్రీ శక్తి అమ్మవారి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం శక్తి పటాల ప్రదర్శనలు ప్రారంభమయ్యాయి. కలకత్తాలో మాదిరి దసరా తొమ్మిది రోజులు ఇక్కడ కూడా శక్తి పటాలు కట్టడం అనవాయితీగా వస్తోంది. అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా శరన్నవరాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఆలయ పాలకవర్గం అన్ని ఏర్పాట్లు చేసింది. కాకినాడలోని అన్నవరం దేవస్థానంలో శరన్నవరాత్రులు వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. దేవస్థానంలో వెలసిన వనదుర్గ, కనకదుర్గ అమ్మవారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మొదటి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అవుతారంతో భక్తులకు అమ్మవార్లు దర్శనమిస్తున్నారు. ఉత్సవాల నేపథ్యంలో ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అమ్మవార్ల దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. విజయవాడ, బాసర, శ్రీశైలం, జోగులాంబ, భద్రకాళి ఆలయాల్లో ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.

# రియల్ ఎస్టేట్ బ్రోకర్ రేవంత్ రెడ్డి

- పిచ్చోడి చేతిలో రాయిలా రేవంత్ రెడ్డి పాలన
- ఫార్మాసిటీ భూముల్లో రియల్ దందా
- మాజీమంత్రి హరీష్ రావు ఆరోపణ



**హైదరాబాద్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** రేవంత్ రెడ్డి పాలన పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు ఆరోపించారు. హైదరాబాద్ సవిరీపంలో ఫార్మాసిటీ కోసం 15 వేల ఎకరాలు మాజీ సీఎం కేసీఆర్ సేకరించారని గుర్తుచేశారు. ఫార్మాసిటీకి అన్ని అనుమతులు వచ్చిన చోట ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. దీని కోసం రేవంత్ ప్రభుత్వం పచ్చని పొలాలు లాక్కుంటుందని ఆరోపణలు చేశారు. 'రేవంత్ రెడ్డి నువ్వు రియల్ ఎస్టేట్ బ్రోకర్ వా, లేక ముఖ్యమంత్రివా' అని సంచలన వ్యాఖ్యలు చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో హరీష్‌రావు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై హరీష్‌రావు తీవ్ర విమర్శలు గుప్పించారు. మూడు, నాలుగు వేల ఎకరాల్లో ఫార్మాసిటీ ఏర్పాటు చేసి, మిగిలిన 10 వేల ఎకరాలను ప్లాట్లు చేసి అమ్మే కుట్ర చేస్తున్నారని విమర్శించారు. బంగారం లాంటి పంట పండే భూముల్లో ఫార్మాసిటీ ఎందుకని నిలదీశారు. మూసీ సుందరీకణ పేరుతో పేదల ఇళ్లు కూలగొడుతున్నారని ధ్వజమెత్తారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరాగాంధీ' గరీబీ హఠావో అంటే రేవంత్ కిసాన్ హఠావో' అంటున్నారని విమర్శలు చేశారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యమని అడిగారు. వరంగల్ డిక్లరేషన్‌లో అసైన్డ్ భూములను పట్టా భూములు చేస్తానని ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ముందు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారని గుర్తుచేశారు. రాహుల్ గాంధీ ఇప్పటికైనా స్పందించు.. రేవంత్‌కు మొట్టికాయలు వేసి హామీలు అమలు చేయించాలని కోరారు. బతుకమ్మ పండుగ వచ్చినా రైతుబంధు రాలేదని ఎద్దేవా చేశారు. రుణమాఫీ పేరుతో దేవుళ్లనూ రేవంత్ మోసం చేశారని ఫైర్ అయ్యారు. న్యాల్‌కల్ మండలంలో తలపెట్టిన ఫార్మాసిటీ భూ సేకరణను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల భూములను లాక్కుంటే చూస్తూ ఊరుకోమని.. అవసరమైతే గ్రీన్ ట్రిబ్యునల్‌కు వెళ్తామని హెచ్చరించారు. రైతుల పోరాటానికి అండగా ఉంటామని హామీఇచ్చారు. రైతుల జోలికి వస్తే రేవంత్ రెడ్డికి బుద్ధి చెబుతామని వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్ శివారులో ఫార్మాసిటీ ఏర్పాటు చేయకుంటే ఆ భూములను రైతులకు తిరిగి ఇవ్వాలని కోరారు. మూసీని మంచిగా చేస్తానని ఫార్మాసిటీ పేరుతో మంజీరా నదిని కలుషితం చేస్తావా అని ప్రశ్నించారు. భూసేకరణను అడ్డుకుంటామని, తానే వచ్చి బుల్డోజర్లకు ఎదురు నిలబడతానని అన్నారు. రేవంత్‌ది నకిలీ ఇందిరమ్మ పాలన అని విమర్శించారు. సీఎం కుర్చీ కోసం రేవంత్ రెడ్డి అన్ని పార్టీలు మారారని విమర్శించారు. పోరంబోకు, రాళ్లురప్పల భూముల్లో ఫ్యాక్టరీలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ భూముల్లో ఏర్పాటు చేయొద్దని సీఎం రేవంత్‌రెడ్డిని హరీష్‌రావు కోరారు.

# ప్రతి కుటుంబం వివరాలు సేకరించాలి





## సర్వేను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** జిల్లాలో పైలట్ సర్వే క్రింద చేపడుతున్న తెలంగాణ ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే ను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం కలెక్టర్, రఘునాథపాలెం మండలం రాములు తాండ గ్రామ పంచాయతీలో చేపడుతున్న సర్వే ను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. సర్వే లో భాగంగా కుటుంబం నుండి సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫోటోను కలెక్టర్ స్వయంగా మొబైల్ చేతపట్టి తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని కుటుంబాలకు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీకి పైలట్ సర్వే క్రింద నియోజకవర్గంలో 2 ప్రాంతాలు, ఒకటి పట్టణ, రెండోది గ్రామీణ ప్రాంతంలో ఎంచుకొని చేపడుతున్నట్లు తెలిపారు. కుటుంబంలో పెద్ద మహిళను కుటుంబ పెద్దగా చూపెట్టాలని ఆయన తెలిపారు. ప్రతి కుటుంబానికి ఒక ఐడి, కుటుంబం లో ఉన్న ప్రతి సభ్యునికి ఒక్కో ఐడి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. వివరాల సేకరణలో ఆధార్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒక రాష్ట్రం, ఒక కార్డ్ క్రింద రాష్ట్రంలో కుటుంబ గుర్తింపు కార్డుగా ఉంటుందని ఆయన తెలిపారు. అధికారులకు వివరాలు అందించి, సర్వే కు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా రఘునాథపాలెం మండల ఎంపిడిఓ అశోక్ కుమార్, తహసీల్దార్ లూథర్ విల్సన్, అధికారులు తదితరులు ఉన్నారు.

# రెండు రోజుల్లో.. డీఎస్సీ అభ్యర్థుల వెరిఫికేషన్ పూర్తి చేయాలి

- రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ పాఠశాలలో డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** డీఎస్సీ పరీక్షలో ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ రెండు రోజులలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక రోటరీ నగర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న డీఎస్సీ సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో డీఎస్సీ అభ్యర్థుల వెరిఫికేషన్ కోసం 14 బృందాలను ఏర్పాటు చేశామని, ఇందులో ఎస్.జి.టి. పోస్టుల అభ్యర్థుల కోసం 8 బృందాలు, ఎస్.ఏ.పోస్టుల అభ్యర్థుల కోసం 6 బృందాలు ఏర్పాటు ఆయన చేసినట్లు తెలిపారు. డీఎస్సీ పోస్టుల భర్తీకి ప్రభుత్వం 1:3 రేషియోలో అభ్యర్థులను ఎంపిక చేసిందని, ఖమ్మం జిల్లా పరిధిలో ఎస్.జి.టి. 508, స్కూల్ అసిస్టెంట్లు 855, ఎల్.పి. 49, పీఈటి లు 30 మంది మొత్తం 1442 మంది అభ్యర్థులు ఎంపిక అయ్యారని, వీరి సర్టిఫికెట్లను అవసరమైతే అదనపు బృందాలను ఏర్పాటు చేసి 2 రోజులలో వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, మండల విద్యాధికారి శ్రీనివాసరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యానగర్ లో బతుకమ్మ సంబరాలు



**తూప్రాన్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పట్టణంలోని 5వ. వార్డు విద్యానగర్ కాలనీ ఆర్డీవో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బతుకమ్మ సంబరాలకు కాలనీ మహిళలు సాంప్రదాయ దుస్తులలో వచ్చి బతుకమ్మ సంబరాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ మహిళలు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా విద్య నగర్ కాలనీలో ప్రతి సంవత్సరం కాలనీ వాళ్లందరితో కలిసి ఘనంగా జరుపుకుంటామని బతుకమ్మ సంబరాలను జరపడం సంతోషకరమని అన్నారు. భారతీయ సంస్కృతిలో అనేక రకాల పండుగలు జరుపుతున్నప్పటికీ ఒక్క తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే పూలద్వారా జరుపుకునే ఏకైక గొప్ప పండుగ బతుకమ్మ పండుగ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఆడపడుచులు పాల్గొన్నారు.

## నూతన మద్యం విధానాన్ని రద్దు చేయాలి




**ప్రొద్దుటూరు, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** నూతన మద్యం విధానాన్ని సవరించాలని మహిళా సంఘం జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం తెలిపారు. గురువారం రాజీవ్ గాంధీ సర్కిల్ లో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మద్యం షాపులు తెరిచి ఉంచే సమయాన్ని కుదించాలని సాయంత్రం ఐదు గంటలకు మద్యం షాపులన్నీ మూత వెయ్యాలని మద్యం గంజాయి కారణంగా మహిళల మీద విపరీతమైన దాడులు జరుగుతున్నాయని అత్యాచారాలు ఆకృత్యాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని నేషనల్ క్రైమ్ బ్యూరో రిపోర్ట్ వెల్లడించిందని వివరించారు. ప్రజా వ్యతిరేకమైన విధానాలు తీసుకోవడం మంచిది కాదని అన్నారు. ఈ ధర్నాకు మద్దతుగా సిపిఎం కార్యదర్శి సత్యనారాయణ సిఐటియు కార్యదర్శి విజయ్ కుమార్ మున్సిపల్ యూనియన్ కార్యదర్శి సాల్మన్ ఐద్వా ప్రొద్దుటూరు కార్యదర్శి వెంకటసుబ్బమ్మ సర్వేశ్వరీ రాములమ్మ ఝాన్సీ విజయ నీతమ్మ గురమ్మ పుష్పలత సిపిఎం నాయకులు చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మకు సుగవాసి ప్రసాద్ పూజలు



**రాయచోటి, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** రాయచోటి పట్టణం కొత్తపేట రోడ్ ఠాగూర్ వీధి దగ్గర దసరా ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన దుర్గమ్మ విగ్రహం దగ్గరికి కార్తికేయ దసరా ఉత్సవ కమిటీ సభ్యులు ఆహ్వానం మేరకు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు హాజరై పూజలు నిర్వహించారు. ప్రసాద్ బాబుకి దసరా ఉత్సవ కమిటీ నిర్వాహకులు ఘన స్వాగతం పలికి ఆయన చేత పూజా కార్యక్రమాలు నిర్వహింపచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి దయతో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని ప్రసాద్ బాబు ఆకాంక్షించారు. శివాజీ,ప్రశాంత్, రెడ్డి శివ,నాగార్జున,గిరి,మణికంఠ,నాగేంద్ర, బడిశెట్టి రవి మనోహర్ సహదేవా, వాకా వాసు మన్నేరు రామాంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట



**విశాఖపట్నం, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** దుర్గా నవరాత్రి సందర్భంగా దుర్గమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశామని విశాఖ మేయర్ హరి వెంకట కుమారి తెలిపారు. గురువారం ఆమె పెద గదిలి శివాలయం పక్కన ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపంలో దుర్గమ్మ విగ్రహ ప్రతిష్టతో పాటు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఆర్వో ప్లాంట్ ప్రారంభించిన మంత్రి



**విశాఖపట్నం, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** భీమిలి నియోజకవర్గం లోని ఆనందపురం మండలంలో గల గంభీరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ను గురువారం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య ఉండటంతో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## సిసి కెమేరాల నిర్వహణపై సమీక్ష



**నాగారం, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** నాగారం పురపాలక సంఘం కార్యాలయంలో గురువారం ఛైర్మన్ కౌకుంట్ల చంద్రరెడ్డి అద్యక్షతన సిసి కెమేరాల నిర్వహణ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఛైర్మన్ కౌకుంట్ల చంద్రా రెడ్డి మాట్లాడుతూ ఇంతకు ముందు సిసి కెమేరాల నిర్వహించిన ఏజెన్సీలతో ఎప్పటికప్పుడు నిర్వహణ పనులు చేయించాలన్నారు. అనంతరం కీసర పోలీస్ స్టేషన్ సిఐ వెంకటయ్య మాట్లాడుతూ సీ సీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు అంటే ప్రతి వారం వారం రికార్డయిన దృశ్యాలకు సంబంధించిన రిపోర్టు సంబంధిత అధికారులకు ఇవ్వాలని ఇలా చేస్తే దొంగతనాలు ఏలా అరికట్టవచ్చునో ఇట్టే తెలుస్తున్నదని సిఐ వెంకటయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఏ.నాగమణి,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సుధర్శనం రఘు,సిఐ వెంకటయ్య,మేనేజర్ చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కృత్రిమ కాలుకు ఎజేఆర్ ఫౌండేషన్ సాయం



**వలిగొండ, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన జోర్క వెంకటేశం ఇటీవల అనారోగ్య కారణాల వల్ల కాలులో రక్తం గడ్డ కట్టి ఇన్ఫెక్షన్ సోకడంతో ఒక కాలు తీసివేయగా సమాచారం తెలుసుకున్న ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి బాధితుని ఇంటికి వెళ్లి పరామర్శించి అక్కడే కూర్చుని డాక్టర్లకి ఫోన్ చేసి మాట్లాడి, బాధితుడికి మనోధైర్యాన్ని చెప్పి కృత్రిమ కాలు ఏర్పాటుకు ఎంత ఖర్చైనా తాను భరిస్తానని హామీ ఇచ్చారు అదేవిధంగా తాను జీవన భృతి పొందేందుకు సహకరిస్తానని తెలిపారు. బాధితుని తల్లిదండ్రులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, విక్రమ్, గనేబోయిన నరసింహ, ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రి ఉత్సవాలకు ఆహ్వానం



**తాండూరు, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** తాండూరు పట్టణ కేంద్రంలోని బసవన్న కట్ట కూడలిలో నిర్వహించే దుర్గామాత నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొనాలని దేవి నవరాత్రి ఉత్సవాల సమితి సభ్యులు అందరూ కలిసి టి.పి.సి.సి ఓ.బి.సి కన్వీనర్, బి. వి. జి. ఫౌండేషన్ చైర్మన్, మాజీ మున్సిపల్ చైర్మన్ సునీత సంపత్ కు ఆహ్వాన పత్రం అందించారు. దేవీ నవరాత్రి ఉత్సవ సమితి సభ్యులు రమేష్ సిందే, అమిత్ సిందే, సునీల్, ఆకాష్ సిందే, నగేష్ గద్రే, లోకేష్, సాయి, రెడ్డి పటేల్, అంజి, సునీల్, ఆకాష్ సిందే, విజయ్, తదితర సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వలిగొండలో దేవి నవరాత్రి ఉత్సవాలు



**వలిగొండ, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** నల్గొండ జిల్లా రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా, గ్రామంలోని శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చి తొలి పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మొదటి రోజు బాల త్రిపుర సుందరీ దేవి అవతారంలో దర్శనమివ్వగా రెండవ రోజు నుండి ప్రతి రోజూ ఒక్కో అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తూ నవరాత్రి ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ నవరాత్రి ఉత్సవాలకి విగ్రహ ధాత ముత్యాల పెద్ద సాయిలు రాములమ్మ, చాడ వెంకటేష్ శోభ కుటుంబ సభ్యులు తొలిరోజు పూజ కార్యక్రమాలు నిర్వహించగా యూత్ సభ్యులు, భవానీలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## కాంగ్రెస్ దాడిలో గాయపడ్డ చిలుక ప్రవీణ్

### పరామర్శించిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ నేతలు

**వలిగొండ, అక్టోబర్ 3(నిఘా న్యూస్):** హైదరాబాద్ పట్టణంలోని సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో జర్నలిస్టు చిలుక ప్రవీణ్ ను పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకొని, మెరుగైన వైద్యం అందించాలని కోరిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్ బూడిద భిక్షమయ్య గౌడ్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరులో ఈదురు గాలుల బీభత్సం





**పెబ్బేరు, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలో ఓ వైపు ఎండలు మండుతుండగా గురువారం సాయంత్రం నుంచి రాత్రి ఈదురు గాలులు, ఉరుములతో భారీ వర్షం కురిసింది. వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో సాయంత్రం నుంచి వర్షం మొదలైంది. ఉరుములు,మెరుపులతో మోస్తారు నుంచి భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులతో అక్కడక్కడ విద్యుత్ స్తంభాలు, చెట్లు నెలకొరిగాయి. పెబ్బేరు పట్టణ కేంద్రంలో కర్నూలు వెళ్లే రహదారిపై ఈదురు గాలులకు చెట్లు విరిగి పడ్డాయి. దీంతో కాసేపు వాహనదారుల రాకపోకలు ఆగిపోయాయి. మున్సిపాలిటీ కేంద్రంలో కరెంటు స్తంభాలు విరిగిపడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.వివిధ గ్రామాల్లో గురువారం సాయంత్రం ఈదురు గాలులు, ఉరుములతో భారీ వర్షం పడటంతో విద్యుత్ తీగలు తెగి పోవడంతో విద్యుత్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

## సమ్మె సైరన్ మోగించిన సత్యసాయి సిబ్బంది

### 16 నెలల జీతాలు రెండు సంవత్సరాలుగా ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించడం లేదు



**కోరుకొండ, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** శ్రీ సత్య సాయి డ్రింకింగ్ వాటర్ సప్లై మెయింటినెన్స్ వర్కర్స్ 16 నెలలగా వేతనాలు అందని కారణంగా రాజమహేంద్రవరం రూరల్ వాటర్ సప్లై ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసు నందు నిరవధిక సమ్మె నిర్వహించారు. 16 నెలలగా వేతనాలు లేక గత 20రోజుల క్రితం రెండు రోజులు ధర్నా నిర్వహించగా ఎటువంటి స్పందన రాకపోవడంతో సమ్మెబాట పట్టవలసి వచ్చిందని ఈ సమ్మె కారణంగా ఐదు మండలాలు సీతానగరం, దేవీపట్నం, గోకవరం, కోరుకొండ, రాజానగరం లకు 80గ్రామాలు గోదావరి త్రాగునీరు ఆగిపోవడం జరుగుతుంది.అధ్యక్షుడు కట్టుమూరి వీరబాబు తెలియజేశాడు. ఈ సమ్మె ముఖ్య ఉద్దేశం పెండింగ్లో ఉన్న 16నెలల జీతాలు గత రెండు సంవత్సరాలగా ఈఎస్ఐ, పిఎఫ్ చెల్లించడం లేదని అదేవిధంగా నూతన కాంట్రాక్టర్ టివివి సత్యనారాయణ వచ్చిన దగ్గర నుండి బ్యాంక్ ఖాతాలో చెమ చేయవలసిన వేతనాలను కొన్ని నెలలు చేతికి ఇవ్వడం జరిగింది ఆ పద్ధతి చట్టరీత్యా నేరం కనుక యధావిధిగా పాత పద్ధతిలో వేతనాలు చెల్లించే విధంగా చేయించాలని జనరల్ సెక్రెటరీ యు ఇసాక్ తెలియజేశారు. సమ్మె కార్యక్రమంలో సిఐటియు నాయకులు పూర్ణిమ రాజు , యూనియన్ నాయకులు ఐ శ్రీనివాసులు, కే మల్లేశ్వరరావు, పి శ్రీనివాస్, జె సురేష్ , కే రామకృష్ణ సత్య సాయి సిబ్బంది పాల్గొన్నారు.

# బంగారమ్మపేటలో.. ప్రధానోపాధ్యాయుడి కృషి

### విద్యార్థుల కోసం ఉచిత రవాణా ఏర్పాటు




**పార్వతీపురం, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు పట్టణంలోని బంగారమ్మపేటలో మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ రంభ రజనీకాంత్ గత ఎనిమిదేళ్లుగా విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. అతను విద్యార్థులకు, నిరుద్యోగ యువత కోసం గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశారు. అతను విద్యార్థులకు గణిత పరీక్షలను నిర్వహిస్తుంటారు. గత 23సంవత్సరాలుగా రజనీకాంత్ నిర్వహించిన గణిత పోటీల నుండి వేలాది మంది విద్యార్థులు ప్రయోజనం పొందారు. ఈ పాఠశాల సాలూరు పట్టణం శివారులో ఉండడంతో మారుమూల గ్రామాల నుండి విద్యార్థులు పాఠశాలకు రావడానికి అనేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో, అలాగే పాఠశాలను మూసివేయ కుండా కాపాడేందుకు తను 2016లో విద్యార్థుల కోసం నెలవారి ప్రాతిపదికన అద్దెకు ఆటోను ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో విద్యార్థులను తీసుకురావడం తిరిగి వారిని దించి రావడము జరుగుతుంది. ఈ సౌకర్యాన్ని ఉపయోగించుకుని అనేకమంది విద్యార్థులు పాఠశాలకు వచ్చి చదువుకోవడం ప్రారంభించారు. 2000లో గణిత ఉపాధ్యాయుడిగా తన వృత్తిని ప్రారంభించిన రజనీకాంత్ 2016లో ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందారు. పాఠశాల మూతపడే దశలో విధుల్లో చేరారు. తను జూన్ 15, 2016 నుండి విద్యార్థుల కోసం ఉచిత రవాణా సౌకర్యాన్ని ప్రారంభించాలని నిర్ణయించుకున్నాడు. ఈరోజు వరకు రవాణా సౌకర్యం కొనసాగుతూనే ఉంది.

## గోకారం చెరువును గోదావరి జలాలతో నింపాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్




**వలిగొండ, అక్టోబర్ 3(నిఘా న్యూస్):** వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామానికి చెందిన రామసముద్రం చెరువును మినీ రిజర్వేయర్ గా చేసి గోదావరి జలాలతో నింపాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. గోకారం సిపిఎం 14వ మహాసభ సిర్పంగి శ్రీరాములు అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా ఎండి జహంగీర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గోకారం గ్రామంలో ఉన్న చెరువు ద్వారా నార్కట్పల్లి వరకు సాగునీరు అందించడానికి ఉపయోగపడుతున్న పరిస్థితి ఉన్నది. కానీ చెరువు లోతు తగ్గిపోవడం వలన నీటి సామర్థ్యం తగ్గి కింది గ్రామాలకు సంబంధించిన రైతులకు సాగు నీరు అందే విషయంలో ఇబ్బంది జరుగుతుందని వారు అన్నారు. అదేవిధంగా ధర్మారెడ్డి పెల్లి కత్వా నుండి గోకారం చెరువు వరకు ఉన్నటువంటి తూములకు డోర్లు లేకపోవడం వల్ల, మధ్య మధ్యలో ఉన్నటువంటి కల్వర్టులు కూలిపోవడం వలన నీరు సాఫీగా రావడానికి అంతరాయం ఏర్పడుతుందని వెంటనే ధర్మారెడ్డి పెల్లి నుండి గోకారం చెరువు వరకు కాల్వకు సంబంధించిన తుమ్ డోర్లు, కల్వర్టుల నిర్మాణం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడి ప్రాంతానికి సంబంధించిన రైతంగం పూర్తిగా వ్యవసాయం మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. మూసి నీటిని ఉపయోగిస్తున్న పరిస్థితి ఉంది. కానీ ఆ మూసి నీరు పూర్తిగా కలుషితం కావడం వల్ల దాంతో పండించినటువంటి పంట తినడం వల్ల ప్రజల ఆరోగ్యాలు దెబ్బ తింటున్నాయని పక్కనే వెళుతున్నటువంటి గోదావరి జలాలను గోకారం చెరువులోకి నింపి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య,సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, సిపిఎం మండల నాయకులు తుర్కపల్లి సురేందర్, కవిడే సురేష్, పబ్బు నారాయణ, నారీ జంగయ్య, నారి రామస్వామి, పబ్బు యాదగిరి, దేశపాక బాబు, రావుల ఈశ్వరయ్య, గంజి శ్రీనివాస్, తౌర్పునూరి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఅంబర్ పేట చైర్ పర్సన్‌గా జయశ్రీ ఏకగ్రీవం



**అబ్దుల్లాపూర్‌మెట్, అక్టోబర్ 3(నిఘా న్యూస్):** పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా పండుగల జయశ్రీ రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాలతో ప్రత్యేక అధికారి పి.సాయిరాం,ఆర్డీవో చేవెళ్ల గురువారం పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారం వార్డు కార్యాలయంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మున్సిపాలిటీలో మొత్తం 24 మంది కౌన్సిల్ సభ్యులకు గాను 21మంది సభ్యులు హాజరయ్యారని కోరం సభ్యులు హాజరు కావడంతో సమావేశం నిర్వహించినట్లు ప్రత్యేక అధికారులు తెలిపారు. సమావేశంలో 8వ వార్డు కౌన్సిలర్ పండుగల జయశ్రీ ని మున్సిపల్ చైర్ పర్సన్ గా 12వ వార్డు కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్ ప్రతిపాదించగా 15వ వార్డు కౌన్సిలర్ పాశం అర్చన బలపరిచారు. చైర్ పర్సన్ పదవికి పోటీ ఎవరూ లేకపోవడంతో పండుగల జయశ్రీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించిన ప్రత్యేక అధికారి చైర్ పర్సన్ గా పండుగల జయశ్రీ తో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం పెద్దఅంబర్ పేట్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా పండుగల జయశ్రీ రాజు మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. సమావేశానికి వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి కౌన్సిలర్ లు గ్యారల శ్రీనివాస్ వడ్డేపల్లి విద్యావతి పసుల రాజేందర్ దండెం కృష్ణారెడ్డి చల్లూరి మురళీధర్ రెడ్డి మల్ రెడ్డి దీపిక పబ్బతి లక్ష్మణ్ , మద్ది నరేందర్ రెడ్డి , సిద్ధంకి కృష్ణారెడ్డి , తొండపు రోహిణి రెడ్డి పాశం అర్చన దేవిడి గీత మండల కోటేశ్వరరావు రమావత్ పరశురాం జోర్క గీత ఓరుగంటి సుజాత మోతే మనెమ్మ చెవుల హరిశంకర్ కందాడ అనుపమ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. రవీందర్ రెడ్డి అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన మేడ్చల్ కాంగ్రెస్ నాయకులు



**మేడ్చల్, అక్టోబర్ 3(నిఘా న్యూస్):** పట్నం మహేందర్ రెడ్డి చీఫ్ విప్‌గా నియమితులైన నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, ఎం.పరమేశ్వర్ రెడ్డి సుదీర్ రెడ్డి వజ్రేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్‌లో పీడీఎస్ బియ్యం పట్టివేత



**ఉప్పల్, అక్టోబర్ 3(నిఘా న్యూస్):** ఉప్పల్ పారిశ్రామికవాడలో అక్రమంగా డంపింగ్ చేసిన పీడీఎస్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. పోలీసుల వివరాలు వివిధ ప్రాంతాల నుంచి తక్కువ ధరలకు కొని ఉప్పల్ పారిశ్రామిక వాడలో సుమారు 100 బస్తాల్లో 45 క్వింటాళ్ల దుండగులు డంపింగ్ చేశారన్నారు. పీడీఎస్ బియ్యాన్ని డంపింగ్ ప్రాంతం నుండి గుజరాత్ కి తరలించే క్రమంలో విశ్వసనీయ సమాచారం మేరకు గోదాంపై దాడి చేసి,9 మందిని అరెస్టు చేశామన్నారు. కేసు నమోదు చేశారు.

## జడ్జిల నియామకాల్లో బీసీలకు అన్యాయం

### అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంశీకృష్ణ



**హైదరాబాద్, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** జూనియర్ సివిల్ జడ్జి(జేసీజే) నియామకాల్లో బీసీలకు న్యాయం జరిగేలా చూడాలని తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ సభ్యులను గురువారం మర్యాదపూర్వకంగా కలసి విజ్ఞప్తి చేసినట్లు తెలంగాణ జూనియర్ అడ్వకేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కుల వంశీకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అయన మాట్లాడుతూ జేసీజే పరీక్ష రాసే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి.నిరంజన్, కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మి లకు వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో జేసీజే పరీక్షలో ప్రస్తుత నోటిఫికేషన్ బీసీ అభ్యర్థులకు వ్రాత పరీక్ష, వైవా-వోస్ కనీస కట్-ఆఫ్ మార్కుల రిజర్వేషన్ లేకుండా నియమాలు పెట్టారన్నారు. ఆ నియమాలని సవరించి సామాజిక న్యాయం కల్పించాలని కోరినట్లు తెలిపారు. అదేవిధంగా బీసీ యువ న్యాయవాదులకు స్టైఫండ్ అందజేయాలని కోరినట్లు చెప్పారు.

## సిఎంఆర్ కుంభకోణంపై... సిబిసిఐడి విచారణ జరిపించాలి : సిపిఐ



**ఖమ్మం, అక్టోబర్ 3(నిఘా న్యూస్):** సిఎంఆర్ రైస్ కుంభకోణంపై సిబిసిఐడి విచారణ నిర్వహించి దోషులను కఠినంగా శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఖమ్మం జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఈ మేరకు సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ గురువారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు.జిల్లాలో సిఎంఆర్ రైస్ విషయంలో అధికారులు రైస్ మిల్లర్లు కుమ్మక్కై రూ. 400 కోట్ల ప్రజా ధనాన్ని మింగేశారని ఆయన ఆరోపించారు.లేవి విషయంలో ప్రతి ఏడాది వందల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని తీసుకుని ఎగవేతకు పాల్పడుతున్న ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు.అధికారులు, మిల్లర్లు కుమ్మక్కవుతున్న ప్రభుత్వం ఉదాసీన వైఖరిని అవలంభిస్తుందని ప్రసాద్ తెలిపారు.సామాన్యుల విషయంలో అత్యంత కఠినంగా వ్యవహరించే అధికార యంత్రాంగం మిల్లర్ల విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తుందని ప్రశ్నించారు.కొందరు మిల్లర్లు సంపన్నుల విషయంలో ప్రభుత్వం సాగిల పడుతుందని వారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేసిన పట్టించుకునే స్థితిలో లేదని ఆయన ఆరోపించారు.లేవి బియ్యం విషయంలో మిల్లర్లకు సానుకూలంగా పెద్ద మొత్తం ప్రజల సొమ్మును చెల్లిస్తున్నారని దీని వెనుక పెద్ద కుంభకోణం దాగి ఉందని దశాబ్ద కాలంగా సాగుతున్న ఈ కుంభకోణానికి సంబంధించి సిబిసిఐడి చేత విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు తగు రీతిలో స్పందించకపోతే సిపిఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామన్నారు. అవినీతికి పాల్పడిన రైసు మిల్లుల ఎదుట కూడా ఆందోళన చేపడతామని ఆయన తెలిపారు.

# మల్కాజిగిరి ప్రజల భిక్షతో బతికిన రేవంత్

### జీవితాలు దారపోసి కట్టుకున్న ఇండ్లు కూల్చుతాం అంటే పుట్ట గతులుండవన్న ఎంపీ ఈటల

**మల్కాజిగిరి, అక్టోబర్ 3 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ బండ చెరువు చుట్టూ ఉన్న 18కాలనీల ప్రజలు హైడ్రా అధికారుల ప్రకటనలు చూసి ఆందోళన చెందుతున్నారు. మౌలాలీ డివిజన్, వినాయక్ నగర్ డివిజన్ పరిధి కాలనీలుగా ఉన్న శివానంద నగర్, కృష్ణ నగర్, ఆర్టీసీ కాలనీ, శంకరయ్య కాలనీ, పిబి కాలనీ, పిబి సూర్య కాలనీ, బృందావన్ కాలనీ, సంతోషిమా కాలనీ, సింహాద్రి కాలనీ, ఎన్బిసి కాలనీ, శివగౌరీ కాలనీ, లక్ష్మీ నగర్, జైన్ మందిర్, చంద్రగిరి కాలనీ, లాల్వాని కాలనీలు 35ఏండ్ల క్రితమే ఏర్పడ్డాయి. పేద మధ్య తరగతి ప్రజల ఆవాస కేంద్రాలు. జీవితం మొత్తం దారపోసి ఇక్కడ కట్టుకున్న ఇండ్లు కూల్చుతామంటే సహించేది లేదని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గురువారం బండ చెరువు చుట్టూ ఉన్న కాలనీల్లో స్థానిక నాయకులతో కలిసి ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడారు. ఆందోళన, భయం వద్దు అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ చిరు ఉద్యోగులు, రోజువారి కూలీలు, పేదవారు జాగలు కొనుక్కొని ఒక తరం మొత్తం కష్టపడి ఇల్లు నిర్మించుకున్నారు. చనిపోతే అనాధ శవాల లాగ మారకూడదని సొంత ఇల్లు కోసం పేదవాడు తాపత్రయపడతారని స్థానిక పరిస్థులపై చూసి ఈటల రాజేందర్ మాట్లాడారు. ఒకవైపు పేదల ఇండ్లు కూలగొట్టం నిశ్చింతంగా ఉండండి అంటూనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కమిషనర్ రంగనాథ్ లు ఎఫ్టిఎల్ బఫర్ జోన్ల పేరుతో మార్కింగ్ చేయటమేమిటి అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిని ఒకటే అడుగుతున్నాను నీవు బాధ్యత గల మనిషివి అయితే చెరువులు చుట్టూ లక్షల సంఖ్యలో ఇండ్లు ఉంటాయి. నీకు ఓటు వేసి గెలిపించిన పాపానికి లక్షలాది ఇళ్లలో కంటిమీద కునుకులేకుండా చేస్తున్నారు. శనివారం ఆదివారం వస్తే ఎక్కడ బుల్ డోజర్లు వస్తాయి అని బిక్కుబిక్కుమంటూ బ్రతకడానికి కారణం రేవంత్ రెడ్డి కాదా అని ప్రశ్నించారు.

కోర్టులు, చట్టాలు, రాజకీయ నాయకులు లెక్క కాదని హైడ్రా అధికారులు మాట్లాడుతున్నారు. నిర్మాణం చేయడం కష్టం.. రక్తాన్ని చెమటగా మార్చి పైస పైసా జమ చేసుకొని కట్టుకుంటే క్షణాల్లో కూల్చివేసే అధికారం నీకు ఎవరు ఇచ్చారని హైడ్రా కమిషనర్‌పై ఈటల మండి పడ్డారు. హైదరాబాద్ మునిగి పోవాలని, వరదలు రావాలని, అక్రమ నిర్మాణాలు చేపట్టాలని ఎవరు కోరుకోవడం లేదు. కానీ హైదరాబాదులో చెరువులన్నీ మురికి కూపాలుగా మారిపోయాయి. పక్కనే ఉన్న బోర్లలోకి ఆ నీళ్లు వచ్చి కలిషితమవుతున్నాయి. హుస్సేన్ సాగర్ చుట్టూ



ఐమ్యాక్స్, ఎన్టీఆర్ ఘాట్, నక్లెస్ రోడ్, బిర్యానీ సెంటర్లు వస్తే ఓకేనా అని ఈటల అన్నారు. రేవంత్ రెడ్డి నీకు కొడంగల్లో ఓడిపోతే మల్కాజిగిరి ప్రజలు ప్రాణం పోశారు. హైదరాబాదులో ఎక్కువ చెరువులు ఎక్కువ హైడ్రాబాధితులు మనోవేదన పడుతున్నది మల్కాజిగిరి ప్రజలే.. మల్కాజిగిరి రాజకీయ బిక్ష పెట్టమని అడిగితే గెలిపించారు. ప్రజలతో పెట్టుకున్న వారు ఎవరు బాగుపడలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఎంపీ విమర్శలు చేశారు. అధికారులు బాసుల ఆదేశాల ప్రకారం వచ్చి పిచ్చిపిచ్చి పనులు చేస్తే జైలుకు పోవడం కాయమని ఎంపీ ఈటెల హైడ్రా అధికారులను హెచ్చరించారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com